జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి గురువారం 10 సెప్టెంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 68 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

## భారత దేశంలోనే తెలంగాణ హబ్‌గా ఫార్మా రంగం




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఔషధ రంగ సంస్థను ప్రపంచ మార్కెట్లో అనుసంధానం చేయడంలో జిఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో కీలక పాత్ర

జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ సీఈవో కథీర్ కథీరవన్

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నోవాటేల్ లో కోల్డ్ చైన్ అన్బ్రోకెన్ 2026 లీడర్‌షిప్ రెండు రోజుల అవగాహన కార్యక్రమం

పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎయిర్పోర్ట్ సీఈవో కథీర్ కథీరవన్,

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** గణేష్ నిమజ్జన ఊరేగింపును సురక్షితంగా,సజావుగా పర్యావరణహితంగా నిర్వహించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ తో కలిసి ఉదయం వివిధ చెరువులు, కుంటలు నిమజ్జన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఆయా ప్రాంతాల డిప్యూటీ కమిషనర్లు ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యు బి డి , పారిశుద్ధ్య విభాగాలు, రామ్‌కీ, ఈ పి టి ఆర్ ఐ, అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులు, భద్రతా చర్యలు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్,భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. రాంపల్లి లేక్, నాగారం వార్డు, ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, పెద్ద విగ్రహాల నిమజ్జనంతో పాటు చిన్న గణేష్ విగ్రహాల కోసం చెరువుకు సమీపంలో బేబీ పాండ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బేబీ పాండ్‌ను భవిష్యత్తులో బతుకమ్మ కార్యక్రమాలకూ వినియోగించుకునే విధంగా నిర్మించి, నిర్వహించాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా జరిగేలా చిన్న మరియు పెద్ద విగ్రహాలకు రెండు వేర్వేరు నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వద్ద క్రేన్లు, వైద్య సహాయం, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ సదుపాయాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పాత గణేష్ విగ్రహాలను తొలగించి,

## దళిత ద్రోహి కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని దళితులే బొంద పెడతారు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** దళిత ద్రోహి కేసీఆర్ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని దళితులే బొంద పెడతారు నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు గాంధీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ కుమార్ తాత మధు నవీన్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై

## ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయాలి..



కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన - సర్పంచులు

సర్పంచ్‌లకే పూర్తి చెక్ పవర్ ఇవ్వాలి... బోయిని రాములు

జాయింట్ చెక్ పవర్‌తో గ్రామాభివృద్ధికి ఆటంకాలు - మందిపాల్ వెంకట్

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవపల్లి లోని దుర్గా కన్వెన్షన్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపకాలు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



# ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో మున్సిపల్ అధికారుల విస్తృత పర్యటన:

**పౌర సేవలు, మౌలిక వసతులపై కమిషనర్ జి. సృజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ పర్యటించారు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రతిరోజు ఒక వార్డు ప్రాధాన్యతా కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు బొల్లారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, ఐఏఎస్ శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించి, వార్డు పరిధిలోని ప్రస్తుత పరిస్థితులను, మౌలిక వసతులను స్వయంగా పరిశీలించారు.

నివాసితులు, ఆర్‌డబ్ల్యూఏలతో ముఖాముఖి:
ఈ పర్యటనలో కమిషనర్,జోనల్ కమిషనర్ స్థానిక నివాసితులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వార్డులో తాము ఎదుర్కొంటున్న ప్రధాన పౌర సమస్యలను, కాలనీల్లో చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనులను నివాసితులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా,వీధి దీపాలు మరియు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి పలు అంశాలపై కాలనీవాసులు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. మౌలిక వసతులు, సేవల సమీక్ష:ఈ సందర్భంగా కమిషనర్ జి.సృజన, ఐఏఎస్ వార్డులో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పౌర మౌలిక సదుపాయాలను, కార్పొరేషన్ ద్వారా సాగుతున్న రోజువారీ పౌర సేవలను మరియు నిర్మాణంలో ఉన్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. అధికారులకు కీలక ఆదేశాలు:సమీక్ష అనంతరం కమిషనర్ జి. సృజన, ఐఏఎస్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ సంబంధిత మున్సిపల్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:
తక్షణ చర్యలు: నివాసితులు లేవనెత్తిన ప్రధాన సమస్యలపై వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో,తక్షణమే స్పందించి కార్యాచరణ ప్రారంభించాలి. మౌలిక వసతుల బలోపేతం: వార్డులో పౌర మౌలిక సదుపాయాల నాణ్యతను పెంచడంతో పాటు,ప్రజా సేవలను మరింత వేగవంతం చేయాలి. మెరుగైన వాతావరణం: బొల్లారం వార్డు నివాసితులకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు ఉన్నతాధికారులు,ఇంజనీరింగ్,పారిశుధ్య మరియు విపత్తు నిర్వహణ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రతి వార్డుకు అభివృద్ధి బాటే లక్ష్యం"

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**రంగారెడ్డినగర్‌లో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు**
**పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యాదయ్య**





**చేవెళ్ల, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**ప్రతి వార్డుకు అభివృద్ధి బాటే లక్ష్యం.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మా ప్రధాన ధ్యేయం" అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలోని 17వ వార్డు రంగారెడ్డి నగర్‌లో రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కృష్ణానాయక్‌తో కలిసి బుధవారం కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంగారెడ్డినగర్ ప్రజల ఎన్నో రోజుల కోరిక మేరకు రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం, పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్‌రెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కో-ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, బక్కారెడ్డి రవీందర్‌రెడ్డి, చాన్ పాషా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పడాల ప్రభాకర్, శివకుమార్ గుప్తా, శంకర్, మోహన్‌రెడ్డి, జాంగిర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఉప సర్పంచ్‌లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు లియాకత్, జానకిరామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలోనే ఫార్మా రంగంలో తెలంగాణ హబ్ గా మారింది

**రాజ్యసభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర**
**ఔషధ రంగ సంస్థను ప్రపంచ మార్కెట్లో అనుసంధానం చేయడంలో జిఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో కీలక పాత్ర**
**జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ సీఈవో కధీర్ కధీరవన్**
**శంషాబాద్ ఎయిర్పోర్ట్ నోవాటేల్ లో కోల్డ్ చైన్ అన్బ్రోకెన్ 2026 లీడర్‌షిప్ రెండు రోజుల అవగాహన కార్యక్రమం**
**పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర,ఎయిర్పోర్ట్ సీఈవో కధీర్ కధీరవన్, ప్రముఖులు**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** భారత దేశంలోనే ఫార్మా రంగంలో తెలంగాణ హబ్ గా మారిందని రాజ్యసభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర పేర్కొన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నోవాటేల్ లో కోల్డ్ చైన్ అన్బ్రోకెన్ 2026 లీడర్‌షిప్ రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర,ఎయిర్పోర్ట్ సీఈవో కధీర్ కధీరవన్, ప్రముఖులు హాజరై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనుషులకు ఎలాగైతే కూలింగ్ అవసరము మనం వాడే వస్తువులకు కూడా శుభ్రంగా ఉండాలంటే కోల్డ్ అవసరమన్నారు. పండించే కూరగాయలు తీసుకునే ఆహారం, ఫార్మా రంగానికి కూడా అవసరం అన్నారు. మందులు కంపెనీ నుంచి హాస్పిటల్కు రావాలన్న హాస్పిటల్ లో నిల్వ ఉండాలని కోల్డ్ అవసరమన్నారు. ఫార్మా రంగానికి భారతదేశంలోనే తెలంగాణ ఒక అద్భుత మారబోతుందని ఇప్పటికే మారిందన్నారు. కోవిడ్ లాంటి మహమ్మారిని తరిమికొట్టేందుకు వ్యాక్సిన్ తయారుచేసింది కూడా హైదరాబాదులోనే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 33 ఎకరాలలో ఫార్మసిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫార్మా రంగానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయి అన్నారు.
జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ సీఈవో కధీర్ కధీరవన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో హైదరాబాద్‌లోని జీవశాస్త్రాలు మరియు ఔషధ రంగ వ్యవస్థను ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో 1,79,000 మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించింది. ఇందులో ఎగుమతి సరుకులో 61 శాతం ఔషధ ఉత్పత్తులు ఉండటం ద్వారా, భారతదేశంలోని ప్రముఖ ఔషధ వాయు సరుకు రవాణా కేంద్రాల్లో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. హైదరాబాద్, ఔషధాలు మరియు త్వరగా పాడైపోయే వస్తువుల కోసం భారతదేశంలోనే మొట్టమొదటి ప్రత్యేక ఉష్ణోగ్రత-నియంత్రిత వాయు సరుకు రవాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, ప్రత్యేక సరుకు నిర్వహణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొన్నారు. కార్గో టెర్మినల్ 2, సంవత్సరానికి అదనంగా 50,000 మెట్రిక్ టన్నుల సరుకు నిర్వహణ సామర్థ్యంతో, ఔషధాలు, త్వరగా పాడైపోయే వస్తువులు, ఈ-కామర్స్ మరియు ఇతర అధిక విలువ కలిగిన సరుకు విభాగాల్లో భవిష్యత్ వృద్ధికి ఎయిర్పోర్ట్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్ చీపిరిశెట్టి, డైరెక్టర్ ఆఫ్ లైఫ్ సైన్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సర్వేష్ సింగ్, ప్రెసిడెంట్ ఆఫ్ ఏసిఐఎఫ్ హడ్ కార్గో ఎయిర్ ఇండియా రమేష్ మామిడాల, చైర్మన్ ఆఫ్ సిసియుబి సిఈఓ సతీష్ లక్కరాజు తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బాలంరాయి చౌరస్తాలో ఇందిరమ్మ క్యాంటీన్‌లో బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

**. పేదలు, కార్మికులకు అందుబాటు ధరలో నాణ్యమైన అల్పాహారం: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు-3 బాలంరాయి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. పేదలు, కార్మికులు, చిరు ఉద్యోగులు, రోజువారీ కూలీలకు అందుబాటు ధరలో నాణ్యమైన భోజనం, టిఫిన్ అందించడమే ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ఈ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. క్యాంటీన్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మట్టి గణపతులనే పుజిద్దాం.... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 వేల మట్టి వినాయకుల పంపిణీ**
**చందానగర్, దీప్తి శ్రీ డివిజన్ లలో శనివారం నుండి పంపిణీ**
**బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** బొబ్బ చారిటబుల్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి వినాయుకలను,శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి,కూకట్పల్లి ఎం.ఎల్. ఏ మాధవరం కృష్ణ రావు ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ.. చందానగర్, దీప్తి శ్రీ నగర్ డివిజన్లలో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 వినాయకులను పంపిణీ చేస్తున్నాం అని,పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతులను ప్రతిష్టాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగ రావు,సలీం,చందర్ రావు, గౌస్,అంజి యాదవ్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని కళ్ళు దుకాణం పై ఎక్సైజ్ పోలీసులు దాడి:సిఐ నాగరాజు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి గోపి నగర్ ప్రాంతంలో ఎస్టిఎఫ్ డి టీం సిఐ నాగరాజు సిబ్బంది కలిసి అనుమతులేని తాడి షాపులో కళ్ళు అమ్మకాలు జరుపుతున్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి కల్లును నేలపాలు చేశారు. సంబంధిత కళ్ళు దుకాణం వివరాలను శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ డి టీం సిఐ నాగరాజు తెలిపారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం

**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన ఐఏఎస్**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ అనధికార నిర్మాణాలను నియంత్రించి,భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించే దిశగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి బృందాలు నిర్మాణాలను పరిశీలిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి, నిర్దేశిత విధానాల ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నాయి. నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో 19 అనధికార నిర్మాణాలను గుర్తించగా, 17 కూల్చివేతలు చేపట్టారు. 10 నోటీసులు జారీ చేశారు. మూడు జోన్లలో సమన్వయంతో ఈ చర్యలు చేపట్టారు. నేటి కూల్చివేతల్లో శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 6, కుత్బుల్లాపూర్ జోన్‌లో 6 ఉన్నాయి. గుర్తించిన అనధికార నిర్మాణాలపై గుర్తింపు,పరిశీలన నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల వరకు ప్రతి కేసును నిర్దేశిత విధానాల ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ,అవసరమైన చోట సంబంధిత బృందాలతో సమన్వయం చేసుకుని చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించే అనధికార నిర్మాణాలపై సీఎంసీ పరిధిలో నిరంతర తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగనున్నాయి.

# కాలభైరవ స్వామీ ఆలయం 2026-2027 కు నూతన కమిటీ ఏర్పాటు




**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** ఉప్పల్ భగయత్ నందు స్వయంభు గా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ 2027 కు నూతన కమిటీని ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేసింది, గత నెల ఏప్రిల్ 14వ పాత కమిటీ సమయము ముగిసిన సందర్భంగా పాత కమిటీని రద్దుచేసి ఆలయ కమిటీ సభ్యులు నూతన కమిటీని ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాత కమిటీ లో ఉన్న ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ పదవీకాలం ను సెప్టెంబర్ 9, 2026 నుండి సెప్టెంబర్ 9 2027 వరకు కొనసాగే విధంగా ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి నిర్ణయించడం జరిగింది,ఈ సమావేశం లో వ్యవస్థాపక అధ్యక్షులు కంచమీది శివయ్య, కమ్మ లక్ష్మణ్, ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, బొమ్మల సుధాకర్, ఎం రమాకాంత్ రెడ్డి, ఈగ సంతోష్, శామీర్పేట వినోద్ రెడ్డి, పూడూరి ఉపేందర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, బాషాపల్లి నిరంజన్, ఆకుల చందర్,రెడ్డి గారి సంజీవరెడ్డి,చింతల నరసింహా రెడ్డి, గడ్డి నరసింహారెడ్డి, గౌరీష్, కటికం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు,

# సెక్యూరిటీ కార్మికులకి రావలసిన వేత్తనం ఇప్పించిన

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ టీఎం మిశ్రా అనే సెక్యూరిటీ కాంట్రాక్టర్ గత 2022లో ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ కు రావాల్సిన 50000/- రూపాయలు సెక్యూరిటీ గాడ్స్ కు ఇవ్వాల్సి ఉండగా అవి కంపెనీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అవి ఇవ్వకపోవడంతో గత కొన్ని రోజుల నుంచి కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా పనిచేస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డ్స్ మానేయడం జరిగింది... ముగ్గురు సెక్యూరిటీ గాడ్స్ కు మొత్తం రావలసిన గత సంవత్సరం 2022, లో సెక్యూరిటీ గాడ్స్ ముగ్గురీ కి కలిపి మొత్తం 50వేల/- రూపాయలు రావాల్సి ఉండగా సెక్యూరిటీ గాడ్స్ కి వేత్తనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవారూ సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గాడ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన “బొల్లారం ఇండస్ట్రీ లోకి వచ్చి” కంపెనీతో మాట్లాడి ఆ ముగ్గురు డబ్బులు సెక్యూరిటీ కాంట్రాక్టర్ కు ముగ్గురు గాడ్స్ 50వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేత్తనం మొత్తం సెక్యూరిటీ కాంట్రాక్టర్ కి ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# కోలన్ హనుమంత్ రెడ్డి మాతృమూర్తి సులోచన మృతి.. నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి సులోచన స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బాచుపల్లి లోని వారి నివాసానికి చేరుకుని సులోచన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కోలన్ హనుమంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. సులోచన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు

# ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా దాసరి ప్రసాద్ ఎన్నిక



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 09 (ప్రజాజ్యోతి):** కార్మికులు, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన దాసరి ప్రసాద్ అన్నారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో ఆయనను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో కార్మిక, కర్షకుల సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని మహాసభలు నిర్ణయించాయి. అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలను నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు.రంగారెడ్డి జిల్లా బీఓసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న దాసరి ప్రసాద్‌కు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించడం పట్ల కార్మికవర్గంలో హర్షం వ్యక్తమవుతోంది.రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు.తనకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి,సీపీఐ పార్టీ పెద్దలకు దాసరి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# శంకర్ పల్లి మండలం రావులపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కాళోజి నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి మాట్లాడుతూ కాళోజీ జీవితం, నిజాం రజాకర్లకు వ్యతిరేక పోరాటం, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ భాష, యాసలకు జరిగిన అవమానాలకు ఎదురునిలిచి తన రచనల ద్వారా ఆంధ్రా పాలకులపై నిరసన తెలిపిన తీరు, ఆయన కనబరచిన పోరాట స్ఫూర్తి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఎందుకు ఏర్పడాలో ప్రజలకు వివరించిన తీరు గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఇంకా ఆయన జయంతి రోజును ప్రతి సంవత్సరం “తెలంగాణ భాషా దినోత్సవం” గా జరుపుకుంటున్నామని తెలిపారు. కాళోజీ జీవితాన్ని, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భావి తెలంగాణ అభివృద్ధిలో భాగమయ్యే విధంగా విద్యార్థులు తయారు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు విద్యాశాఖ ద్వారా వచ్చిన బెల్టులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఆనందం, రేష్మా బేగం, చంద్రకళ పాల్గొన్నారు.

# ఉప్పరిగూడ అంగన్వాడీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పరిగూడలోని అంగన్వాడీ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా బోధన, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులను పరిశీలించారు. చిన్నారుల హాజరు పట్టికను, వారి ఆరోగ్యం, పోషకాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ వినీతాదేవి, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకగా నిలిచిన మహనీయుడు కాళోజి: డీసీ సత్యనారాయణ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం--15, రాగన్నగూడలో బుధవారం కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు కేవలం కవి మాత్రమే కాదని, ప్రజల కష్టాలు, కన్నీళ్లు, ఆకాంక్షలను తన కలం ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవని కొనియాడారు. అన్యాయం, అక్రమం, అసమానతలపై నిర్భయంగా తన గళాన్ని వినిపించిన కాళోజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు.ప్రజల కోసం మాట్లాడటం, సమాజం కోసం ఆలోచించడం, అన్యాయాన్ని ప్రశ్నించడం కాళోజీ మనకు నేర్పిన గొప్ప పాఠాలని అన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నాయని పేర్కొన్నారు. కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం, మానవత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డీఈఈ బిక్షపతి, ఏఎంసీ శ్రీనివాసులు, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంఓహెచ్ శారదతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుల వినతి


బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి): మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసినట్లు పేర్కొంటున్న అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు ఓల్డ్ బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చేశారు.డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఎస్సై శివశంకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ సీఎం కేసీఆర్ మరణాన్ని కోరుకున్నట్లుగా అత్యంత అభ్యంతరకరంగా, బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఇందుకు సంబంధించిన వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి, వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు.ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై శివశంకర్‌ను బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షురాలు లలిత, శశికళ, రోజా, దేవి, పోచయ్య, రాజు గౌడ్, గుడి రాజు, ఇస్మాయిల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుల పాలిట శాపంగా మారిన బిల్డర్ లు

## డిప్యూటీ కమీషనర్ శేరిలింగంపల్లి కి పీర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ డివిజన్ లోని డి ఎల్ ఎఫ్ ప్రధాన రహదారికి ఆనుకొని ప్లాట్ నెంబర్ 99/బి పక్కన మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏడు అంతస్తులు నిర్మించి అమాయక ప్రజలకు అమ్ముదామని ఇట్టి భవనానికి సూచిక బోర్డు (హౌస్ ఫర్ సేల్ )నియమించినారు ఇది ఎంతవరకు సబబు ఇట్టి భవనానికి సంబంధించి గతంలో అనేక ఫిర్యాదులు వచ్చినా గాని బిల్డర్లు ఎలాంటి భయము లేకుండా మూడు అంతస్తులు అనుమతులతో ఏడు అంతస్తులు ఒక ఇంచ్ కూడా సెట్ బ్యాక్ లేకుండా,సెల్లార్ తో సహా భవనాన్ని నిర్మించినారు ఇట్టి భవనం అక్రమము అని తెలితే హైడ్రా అధికారులు వచ్చి కూలగొడతారు అప్పుడు అమాయక ప్రజలు బలి అవుతున్నారు.ఇట్టి అక్రమ భవనాన్ని నిర్మించిన బిల్డర్లు మాత్రం డబ్బులు తీసుకొని పారిపోతున్నారు.ఇది ఎంతవరకు సబబు అని నేను మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నాను వెంటనే సీఎంసి అధికారులు ఇట్టి భవనాన్ని సీజ్ చేసి ఇట్టి భవనానికి కరెంటు సౌకర్యము,నీటి సౌకర్యం ఇవ్వకుండా సంబంధిత కార్యాలయాలకు లేక పంపించి భవనాన్ని అమ్మకుండా చూడాలని, రిజిస్ట్రేషన్ ఆఫీస్ కూడా ఒక లేఖ రాసి ఇట్టి భవనానికి రిజిస్ట్రేషన్ చేయకూడదు అని తెలియజేసి ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడాలని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి తెలియజేస్తున్నాడు ఇట్టి నిర్మాణానికి సంబంధిచిన బిల్డర్ లు ప్రవీణ్ కాసయ్య సుధాకర్ లు వెంటనే వీరికి నోటీసులు జారీ చేసి ప్రజలను కాపాడగలరు అని కోరారు.

# చెత్త రహిత చేవెళ్లే లక్ష్యం!

## మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి

## మార్నింగ్ శానిటేషన్ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్




**చేవెళ్ల, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్లను చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు పారిశుధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. రోడ్లు, ప్రధాన కూడళ్లు, కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బుధవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆమె మార్నింగ్ శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లు, ప్రధాన కూడళ్లు, కాలనీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు. చెత్త రహిత చేవెళ్ల సాధనకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని సమత వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరించాలని, ఇళ్లలోని చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ చేత్త బండిలోనే వేసి సిబ్బందికి సహకరించాలని కోరారు.

# తెలంగాణ ఆహార కమిషన్ పర్యటన సమీక్షా సమావేశం



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సభ్యులు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనను 11.09.2026 నాడు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పర్యటనలో భాగంగా రేషన్ షాపులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ( ఎం సి హెచ్ కిట్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013, సెక్షన్ 4(ఏ) కింద ప్రసూతి ప్రయోజనాల అమలు) పరిశీలించనున్నారు. ఈ పర్యటనలో ప్రజలు ఏవైనా అభ్యంతరాలు తెలుపుటకు అవకాశం ఉంటుందనీ తెలియజేశారు.అనంతరం అదే రోజున మేడ్చల్ - మల్కాజిగిరి సమీకృత జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ ( ఐ డి ఓ సి ) నందు సమీక్షా సమావేశం నిర్వహించబడుతుంది. సంబంధిత అధికారులు తగిన సమాచారం రికార్డులతో ఈ పర్యటన సమీక్షా సమావేశానికి హాజరుకావాలని ఆదేశించడమైనది.

# దళిత ద్రోహి కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని దళితులే బొంద పెడతారు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** దళిత ద్రోహి కేసీఆర్ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని దళితులే బొంద పెడతారు నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు గాంధీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ కుమార్ తాత మధు నవీన్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల్ అమర్ బాబు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ దళిత ద్రోహి అని తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మొదట మోసం చేశాడని దళితుల మూడెకరాల భూమి ఇస్తానని దళిత బంధు ఇస్తానని నమ్మ బల్కి అధికారంలో ఎక్కిన తర్వాత మోసం చేశాడని అన్నారు ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్ష నాయకునిగా కెసిఆర్ శాసనసభలో వచ్చి ప్రజా సమస్యలు చర్చించకుండా వ్యవసాయ క్షేత్రంలో పండుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను కూల్చ డానికి కుట్ర పన్నుతున్నాడని అన్నారు



ప్రజా సొమ్ముతో బల్బెక్కిన బి ఆర్ఎస్ శాసనసభ్యులు మాజీ మంత్రులు రాజ్యాంగబద్ధమైన దళితుడైన గడ్డం ప్రసాద్ స్పీకర్పై అసభ్య పదజాలాలు మాట్లాడుతూ వీధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులను మహిళా పోలీసులను దురుసుగా ప్రవర్తించడం కేటీఆర్ కెసిఆర్ హరీష్ రావు దొరతనానికి నిదర్శనమని అన్నారు దళితుల జోలికి వస్తే బి ఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని అన్నారు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కోఆర్డినేటర్ బాబు రావు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు అసభ్య పదాలు వాడిన తాతా మధు నవీన్ రెడ్డి పై పి ఓ టి అట్రాసిటీ కేసులు బుక్ చేయాలని జాతీయ ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ చైర్మన్ కోరుతామని అన్నారు చట్టపరమైన చర్యలు తీసుకున్నంత వరకు దళితులు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సన్నబియ్యం రేషన్ కార్డు ఉచిత బస్సు ఉచిత గృహ విద్యుత్తు రైతుబంధు రైతు బీమా నిరుద్యోగ యువత మరియు మహిళలకు ఉపాధి ఉద్యోగం అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి ఊర్వలేక టిఆర్ఎస్ కేసీఆర్ కేటీఆర్ దోపిడీదారులు పన్నుతున్న కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని ప్రచారం చేస్తామని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు బి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు

# దుండిగల్ సర్కిల్ గాగిలాపూర్ లోని అక్రమ నిర్మాణం పై సర్కిల్ అధికారుల చర్యలు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ పరిధిలోని చర్చి గాగిలాపూర్ ప్లాట్ నెం. 116 , సర్వేనెంబర్ 192 లో ఎస్ ం2 పర్మిషన్ తీసుకొని ఎస్ ం3 నిర్మిస్తున్న అనధికార అంతస్తును అధికారులు కూల్చివేతలూ చేపట్టినారు ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని కూడా ఉపేక్షించేది లేదని



హెచ్చరించారు. నిఘా తీవ్రతరం దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ గజాలలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు చెక్ అనుమతులు ఒకలా తీసుకొని, అదనంగా అనధికారిక నిర్మాణాలు (ఉన్నాయూతో?రైజెడ్ కన్స్ట్రక్షన్స్ ) చేపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. భారీ కూల్చివేతలు ఖాయం ఇలాంటి అనధికార నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటూ డిమాలిషన్లు కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టిపిఎస్ ముఖేష్ సింగ్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవపల్లి లోని దుర్గా కన్వెన్షన్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపకాలు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని దుర్గా కన్వెన్షన్ హాల్లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ వేదికపై ఎమ్మెల్యే ప్రకాష్



గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, వారికి జ్ఞాపికలు, అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యా రంగానికి పెద్ద పీట వేసి విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకం ప్రవేశపెట్టి విద్యార్థులకు కావలసిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి, వారిని



ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులు పోషిస్తున్న కీలక పాత్రను, వారి నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిఎచ్చ్ఎం చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీల సభ్యత్వం రద్దు చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** తూముకుంట: శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్పై టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, నవీన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో తూముకుంటలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం శాసనసభ గౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభాపతి పదవిలో ఉండటాన్ని అవమానించే విధంగా మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పేర్కొన్నారు.ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, నవీన్ రెడ్డిల వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసనసభ గౌరవానికి విరుద్ధంగా ఉన్నాయని శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీల సభ్యత్వాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక దళిత వర్గానికి చెందిన సభాపతిని కించపరిచే ధోరణి బిఆర్ఎస్ పార్టీ దొరల అహంకారానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. శాసనసభ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికకు గౌరవం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని, వ్యక్తిగత రాజకీయ విమర్శలు హద్దులు దాటి రాజ్యాంగ పదవులను అవమానించే స్థాయికి చేరకూడదని శ్రీశైలం గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, అజయ్ యాదవ్ తదితరులు, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

విద్యార్థులతో మానవహారం -- ప్రభుత్వానికి భాగ్యరధి డిగ్రీ కళాశాల డిమాండ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** టీపీడీఎంఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉద్యమంలో భాగంగా ఈరోజు భాగ్యరధి డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందితో కలిసి మానవహారం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొని విద్యార్థుల సమస్యలకు తమ మద్దతు తెలిపారు.డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం




పడుతోందని, ఫీజులు చెల్లించలేక కొంతమంది విద్యార్థులు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు.లెక్చరర్లు మరియు కాలేజీ సిబ్బందిపై కూడా ఈ పరిస్థితి ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కాలేజీల ఆర్థిక పరిస్థితి దెబ్బతిని, సిబ్బందికి జీతాలు, విద్యా వనరులు, నిర్వహణ ఖర్చులు వంటి అంశాల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కాలేజీలకు నిధులు సకాలంలో అందకపోతే విద్యార్థులకు అందించాల్సిన నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, డిజిటల్ విద్యా సదుపాయాలు మరియు ఇతర విద్యా కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు."విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కాలేజీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసే విధంగా స్పష్టమైన విధానం రూపొందించాలని టీపీడీఎంఏ

తరఫున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, టీచింగ్ స్టాఫ్, నాన్-టీచింగ్ స్టాఫ్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ లోకి భారీగా చేరికలు..

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** 10 ఏళ్లు పాలించిన బి.ఆర్.ఎస్,3 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అబద్ధపు హామీ లు,మాయ మాటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.రాబోయే రోజుల్లో చేరికలు పెరుగుతూనే ఉంటాయి, సీఎంసీ ఎన్నికల్లో



మెజారిటీ సీట్లు బీజేపీ గెలుస్తుంది అని వారు తెలిపారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేయాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. మసీద్ బండ శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 10 ఏళ్లు పాలించిన బి.ఆర్.ఎస్, 3 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అబద్ధపు హామీ లు,మాయ మాటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని, దేశంలో,రాష్ట్రంలో బీజేపీకి ప్రజల మద్దతు నానాటికీ పెరుగుతోందని,నిరుపేదల సంక్షేమం,దేశ భద్రత, సుపరిపాలన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, బుధవారం పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తల రాకతో మన పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామని,కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని,మనమంతా కలిసికట్టుగా రాబోయే రోజుల్లో సీఎంసీ ఎన్నికల్లో మెజారిటీ సీట్ల లో బీజేపీ పార్టీ విజయమే లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు.బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు సూర్య, సునీత్ ,ఉదయ్ ,అభిషేక్,రామ్, దుర్గేష్,అశోక్ ,నిఖిల్,సంతోష్ ,సత్యా, రోహిత్ విశాల్, ఉమేష్ వారి బృందం ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరేష్, రవికుమార్, విజయ్, నరేందర్,కరణ్,సంపత్ కుమార్,ప్రశాంత్,కవిత, వీరేశ్

# ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదు.!

మంచిరెడ్డి కిషన్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలి

రెండున్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలి

డిసిసి అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి:** స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా, ఒక పక్కన వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేస్తూ, గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధిని, రెండున్నర సంవత్సరాలలో చేసి, ప్రజల మన్ననలు పొందుతున్న ఆయనను చూసి ఓర్వలేని, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఓటమి చెంది రెండున్నర ఏళ్ళు గడిచిన ఇంకా మొద్దు నిద్ర వీడినట్టు లేదు అని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ఆదమరచి నిద్రపోయి నియోజకవర్గ అభివృద్ధిని కొంటున్న పడేసి, ఈరోజు ఎమ్మెల్యే రంగారెడ్డి చేసే అభివృద్ధి అంతా, తన హయాంలో చేసినట్టు ఇంకా కలలు కంటూ, ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుతోవ పట్టించే విధంగా మాట్లాడి, రాజకీయ పబ్బం గడుపుకోవడం హాస్యాస్పదం అని మండిపడ్డారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే గత ప్రభుత్వంలో మీరు చేసిన అభివృద్ధి పైన, ఈ రెండున్నర ఏళ్ళలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పై, మాజీ ఎమ్మెల్యే చర్చకు రావాలని, డీసీసీ అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి సవాల్ విసిరారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

### సహజ జలవనరుల పరిరక్షణ తో పాటు భక్తుల భద్రత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం




**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** గణేష్ నిమజ్జన ఊరేగింపును సురక్షితంగా,సజావుగా పర్యావరణహితంగా నిర్వహించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ తో కలిసి ఉదయం వివిధ చెరువులు, కుంటలు నిమజ్జన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఆయా ప్రాంతాల డిప్యూటీ కమిషనర్లు ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యు బి డి , పారిశుద్ధ్య విభాగాలు, రామ్‌కీ, ఈ పి టి ఆర్ ఐ, అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులు, భద్రతా చర్యలు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్,భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. రాంపల్లి లేక్, నాగారం వార్డు, ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, పెద్ద విగ్రహాల నిమజ్జనంతో పాటు చిన్న గణేష్ విగ్రహాల కోసం చెరువుకు సమీపంలో బేబీ పాండ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బేబీ పాండ్‌ను భవిష్యత్తులో బతుకమ్మ కార్యక్రమాలకూ వినియోగించుకునే విధంగా నిర్మించి, నిర్వహించాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా జరిగేలా చిన్న మరియు పెద్ద విగ్రహాలకు రెండు వేర్వేరు నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వద్ద క్రేన్లు, వైద్య సహాయం, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ సదుపాయాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పాత గణేష్ విగ్రహాలను తొలగించి, ఈ ఏడాది నిమజ్జనం చేసిన విగ్రహాలను కూడా సకాలంలో తొలగించాలని సూచించారు. కాప్రా చెరువు బేబీ పాండ్, ఉప్పల్ సర్కిల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, చిన్న గణేష్ విగ్రహాలను నిర్దేశిత కృత్రిమ నిమజ్జన కొలనులోనే నిమజ్జనం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బేబీ పాండ్‌ను పూర్తిగా ఖాళీ చేసి అడుగుభాగంలో పేరుకు పోయిన మట్టి, పూడికను తొలగించి, సమగ్ర పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి, తాజా నీటితో తిరిగి నింపాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో తగిన లైటింగ్, అప్రోచ్ రోడ్లు, సిబ్బంది భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదులాబాద్ లేక్, ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద కూడా కమిషనర్ ఉప్పల్ జోనల్ కమిషనర్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. చిన్న విగ్రహాల నిమజ్జనం కోసం చెరువుకు సమీపంలో బేబీ పాండ్ నిర్మించాలని, దీనిని భవిష్యత్తులో బతుకమ్మ వేడుకలకు కూడా ఉపయోగించుకునేలా తగిన విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో ఉన్న పాత గణేష్ విగ్రహాలను తొలగించడంతో పాటు, ఈ ఏడాది నిమజ్జనం అనంతరం విగ్రహాలను కూడా సత్వరమే తొలగించాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో పూడిక, మట్టి, వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని,క్రేన్లు,వైద్య సదు పాయాలు,అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ, కంట్రోల్ రూమ్, లైటింగ్,అప్రోచ్ రోడ్లను సిద్ధం చేయాలని సూచించారు. ఉప్పల్ నల్ల చెరువు బేబీ పాండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, చిన్న గణేష్ విగ్రహాలను కృత్రిమ నిమజ్జన కొలనులోనే నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాండ్‌ను పూర్తిగా ఖాళీ చేసి పూడిక, మట్టి తొలగించి శుభ్రపరిచి, తాజా నీటితో నింపాలని సూచించారు. భక్తులు సిబ్బందికి అవసరమైన సదుపాయాలు, తగిన లైటింగ్, అప్రోచ్ రోడ్లు, భద్రతా ఏర్పాట్లు నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో సేకరించే పూలు ఇతర సేంద్రియ పూజా సామగ్రిని ప్రత్యేకంగా సేకరించి సహజ ఎరువుగా ప్రాసెస్ చేసేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఉత్పత్తయ్యే ఇతర వ్యర్థాలను కూడా సక్రమంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించా లని ఆదేశించారు.నిమజ్జన ప్రక్రియ మొత్తం సజావుగా సాగేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ,క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.సహజ చెరువులపై నిమజ్జన భారం తగ్గించడం, జలవనరులను పరిరక్షించడం, భక్తుల భద్రతను నిర్ధారించడం మరియు నిమజ్జన ప్రాంతాల ను పరిశు భ్రంగా నిర్వహించడం ప్రధాన లక్ష్యాలుగా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ బాధ్యతతో కూడిన కార్యక్రమం గా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సురక్షిత నిమజ్జనం-పరిశుభ్రమైన నిమజ్జన ప్రాంతాలు -పరిరక్షిత జలవనరులు అనే లక్ష్యంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతోందని అధికారులు తెలిపారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
### షాబాద్ సెక్టార్ అధ్యక్షురాలు చంద్రకళ




**షాబాద్ సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి )** షాబాద్ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన షాబాద్ అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను అరెస్టు చేయడాన్ని సీఐటీయూ షాబాద్ అంగన్వాడీ సెక్టార్ అధ్యక్షురాలు చంద్రకళ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తూ మహిళలు, చిన్నారులకు నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా హైదరాబాద్‌కు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అరెస్టు చేసిన అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయం చేయాలని చంద్రకళ డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి సీఐటీయూ అండగా ఉంటుందని, సమస్యలు పరిష్కరించే వరకు వారి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు దేవి, హైమావతి, మంజుల, కుసుమకుమారి, ఇందిరా తదితరులు ఉన్నారు

# షాబాద్ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు బీభత్సం

### ఆర్టీసీ బస్సు నిర్లక్ష్యానికి విద్యార్థి బలి.. కాలుకు తీవ్ర గాయం
### విద్యార్థి కాలుపై నుంచి వెళ్లిన బస్సు.. తీవ్ర గాయాలు
### డ్రైవర్ల నిర్లక్ష్యంపై ప్రయాణికులు, విద్యార్థుల ఆందోళన





**షాబాద్ మండలం, సెప్టెంబర్ 9 ( ప్రజాజ్యోతి ):** షాబాద్ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురై ఎనిమిదో తరగతి విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. బస్సు విద్యార్థి కాలుపై నుంచి వెళ్లడంతో కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. షాబాద్ మండలం అంతారం గ్రామానికి చెందిన జశ్వంత్ షాబాద్ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. బుధవారం పాఠశాల ముగిసిన అనంతరం షాబాద్ బస్టాండ్‌లో ఉన్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రేగడి చిలుకమర్రి వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లో ముందుకు కదులుతున్న సమయంలో జశ్వంత్ కాలుపై నుంచి బస్సు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో విద్యార్థి కాలుకు తీవ్ర గాయమై, కాలు విరిగినట్లు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తోటి విద్యార్థులు, స్థానికులు స్పందించి జశ్వంత్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

**డ్రైవర్ల అప్రమత్తతపై ప్రశ్నలు**

బస్టాండ్‌లో ప్రయాణికులు, విద్యార్థులు అధికంగా ఉండే సమయంలో బస్సులను నడిపేటప్పుడు డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. బస్సుల వేగాన్ని నియంత్రించడంతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత ఆర్టీసీ అధికారులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టాలని, షాబాద్ బస్టాండ్‌లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని విద్యార్థి కుటుంబ సభ్యులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# ది యానిమల్ ప్లేస్' సందడి చేసిన సినీనటి రష్మి గౌతమ్...

### ఇండియన్ డాగ్స్ చాలా మంచివి అని రష్మి గౌతమ్...

**జూబ్లీహిల్స్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి) :** పెంపుడు జంతువులకు ఆధునిక వైద్య సేవలను అందించేందుకు హైదరాబాద్‌లో 'ది యానిమల్ ప్లేస్' వెటర్నరీ క్లినిక్ ప్రారంభించిన సినీనటి, టీవీ యాంకర్ రష్మి గౌతమ్. డాక్టర్ సలీం మస్కటి, డాక్టర్ మార్షా గాబ్రియేల్ స్థాపించిన ఈ ఆధునిక వెటర్నరీ క్లినిక్ శ్రీ నగర్ కాలనిలో అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సినీనటి రష్మి గౌతమ్ మాట్లాడుతూ "మోడ్రన్ మెడిసిన్, జెన్యూయిన్ కంపాషన్" అనే సిద్ధాంతంతో క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కుక్కలు, పిల్లులు తదితర పెంపుడు జంతువులకు ఒకే చోట సమగ్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా క్లినిక్‌ను తీర్చిదిద్దారు. ఇక్కడ సాధారణ వైద్య సంప్రదింపులు, వ్యాక్సినేషన్లు, డిజిటల్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, ఇన్-హౌస్ ల్యాబొరేటరీ, శస్త్రచికిత్సలు, డెంటల్ కేర్, ఇంటర్నల్ మెడిసిన్, అత్యవసర వైద్యం, గ్రూమింగ్, ఇన్ హౌస్ ఫార్మసీతో పాటు పెంపుడు జంతువులకు అవసరమైన ఉత్పత్తులతో ప్రత్యేక పెట్ స్టోర్‌ను కూడా ఏర్పాటు చేశారన్నారు. ది యానిమల్ ప్లేస్ హెడ్ సర్జన్, ఫౌండర్ డాక్టర్ సలీం మస్కటి కు సాఫ్ట్ టిష్యూ, ఆర్థోపెడిక్ సర్జరీ, ఎమర్జెన్సీ మెడిసిన్, అడ్వాన్స్‌డ్ ఇమేజింగ్ రంగాల్లో దాదాపు పదేళ్ల అనుభవం ఉందన్నారు. ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్, ఫౌండర్ డాక్టర్ మార్షా గాబ్రియేల్ యానిమల్ న్యూట్రిషన్‌లో మాస్టర్స్ పూర్తి చేసి, పెంపుడు జంతువుల నివారణ వైద్యం, వ్యక్తిగత పోషకాహార ప్రణాళికలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని న్నారు.




# భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి మండప నిర్వాకుల అవగాహన సదస్సు

### ఉప్పల్, చిల్కానగర్ శాఖల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం




ఉప్పల్ చిల్కానగర్ శాకలు కలిసి భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉప్పల్ కేకేఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉప్పల్ లా అండ్ ఆర్డర్ సీఐ రామలింగారెడ్డి, ట్రాఫిక్ సీఐ నాగరాజు, జీహెచ్ఎంసీ డీఈ వెన్నెల కుమార్ , టీజీస్పడీసీఎల్ ఏఈ వినయ్ కుమార్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎ ఎస్ బి అధికారులు,సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు. గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన భద్రత,విద్యుత్,నీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, యోగ్ చాప్స్, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్, చిలుక నగర్ శాఖ శివానంద్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి భాగస్వామ్యంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది అని తెలిపారు.

# అంతారంలో ఉచిత వైద్యం.. విశేష స్పందన



**చేవెళ్ల, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** పేద, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆర్‌ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్ చేపట్టిన సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. నిపుణుల వైద్య సేవలను పల్లె గడపకే తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. టెలీమెడిసిన్ సదుపాయంతో నిపుణులైన వైద్యుల సేవలను గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు. రాబోయే రోజుల్లో టెలీమెడిసిన్ సేవలను మరిన్ని గ్రామాలకు చేరువ చేస్తామని ఆర్‌ఎక్స్‌పర్ట్ ఈ-క్లినిక్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో క్లినిక్ ప్రతినిధులు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు

### ఆకారపు అరుణ్ పటేల్ టీం:



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారంఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి, పటాకులు పేల్చి ఆనందంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్ కపర సాయి కృష్ణ జయం దినేష్ నవీన్ సాయి మిట్టు భాష అనిల్ శివ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు అనిల్ కుమార్ యాదవ్ కు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

# యాక్ట్ విత్ స్పీడ్'తో యాక్సిస్ బ్యాంక్ స్పర్ష్ వీక్

AXIS BANK

**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** : కస్టమర్లతో సంబంధాలను బలోపేతం చేసేందుకు యాక్సిస్ బ్యాంక్ సెప్టెంబర్ 7-11 వరకు 'స్పర్ష్ వీక్-2026' నిర్వహిస్తున్నట్లు యాక్సిస్ బ్యాంక్ ఎండీ, సీఈఓ అమితాబ్ చౌదరి బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'యాక్ట్ విత్ స్పీడ్' థీమ్‌తో దేశ వ్యాప్తంగా 2.5 లక్షలకుపైగా కస్టమర్ల అభిప్రాయాలను సేకరించి వేగంగా చర్యలు తీసుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 90 మందికిపైగా ఉన్నతాధికారులు బ్రాంచ్‌లు, లోన్ సెంటర్లను సందర్శించనున్నారు. కస్టమర్ల అభిప్రాయాలపై వేగంగా స్పందించడమే కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. అర్హులైన కస్టమర్లకు ఆటో, ద్విచక్ర వాహన రుణాలను పూర్తిగా డిజిటల్‌గా అందిస్తూ 30 నిమిషాల్లో రుణ మంజూరు, ఖాతాలో జమ చేసే సదుపాయాన్ని బ్యాంక్ అందిస్తుందని తెలిపారు. వృద్ధులకు పెన్షన్, డిజిటల్ బ్యాంకింగ్ అవగాహన, ఎన్ఆర్ఐలకు గ్లోబల్ బ్యాంకింగ్ సమావేశాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు 'ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ కనెక్ట్', వ్యాపారులకు ఎంఎస్ఎంఈ రౌండ్‌టేబుల్స్, రైతులకు ట్రాక్టర్ లోన్ కార్నివాల్స్, గ్రామీణ కస్టమర్లకు 'అప్నా గావ్ అప్నా దేశ్' కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. 'లెట్స్ లిసన్' సెషన్లతో పాటు ఉద్యోగులకు ఏఐ మాస్టర్‌క్లాస్‌లు, హ్యాకథాన్‌లు, డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్‌లు కూడా చేపడుతోందని అన్నారు.

# ఫేక్ మార్ఫింగ్, ఏఐ జనరేటెడ్ చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,**



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా, వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు చిత్రాలు, ఏఐ ద్వారా రూపొందించిన ఫేక్ ఇమేజ్‌లు, దుష్ప్రచార కంటెంట్‌ను ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం డిమాండ్ చేసింది.ఈ మేరకు బీఆర్ఎస్ శాసనసభాపక్షం తరపున ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి తెలంగాణ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ ఐపీఎస్ కు ఫిర్యాదు అందజేశారు.రెండు రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి, దురుసు ప్రవర్తన ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ఉద్దేశ పూర్వకం గా ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫేక్ లేదా ఏఐ జనరేటెడ్ చిత్రాలను నిజమైనవిగా చూపిస్తూ ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడమే కాకుండా,ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ శాసనసభాపక్షం పేర్కొంది.సైబర్ ఫోరెన్సిక్ దర్యాప్తు చేయాలి,ఫేక్, మార్ఫింగ్, ఏఐ జనరేటెడ్ చిత్రాలు, పోస్టులను సైబర్ క్రైమ్ విభాగం వెంటనే గుర్తించి దర్యాప్తు చేయాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. ఈ కంటెంట్ ను రూపొందించిన, అప్‌లోడ్ చేసిన, ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించాలని, సంబంధిత చిత్రాలపై సాంకేతిక ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించా లని విజ్ఞప్తి చేశారు.అలాగే సంబంధిత డిజిటల్ ఆధారాలు, సోషల్ మీడియా అకౌంట్ వివరాలు, యు ఆర్ ఎల్ లు, టైమ్‌స్టాంప్‌లు, మెటాడేటాను భద్రపరచాలని కోరారు. సైబర్ క్రైమ్, పరువు నష్టం, తప్పుడు సమాచార ప్రచారం తదితర వర్తించే చట్టాల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు.ఫేక్, మార్ఫింగ్ కంటెంట్ వ్యాప్తిని అడ్డుకుని ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని బీఆర్ఎస్ శాసనసభాపక్షం పేర్కొంది. రాజకీయ భేదాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికైన ప్రజాప్రతి నిధులపై కల్పిత డిజిటల్ కంటెంట్‌ను తయారు చేసి ప్రచారం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది.అసెంబ్లీ ఘటనపైనా చర్యలు తీసుకోవాలి అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో పోలీసుల వైఖరిపై కూడా సమగ్ర విచారణ జరపాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం కోరింది. సంబంధిత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేసింది.

మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాతంగా, అత్యవసరం గా దర్యాప్తు నిర్వహించి, ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను రూపొందించి ప్రచారం చేసిన వారితో పాటు అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డీజీపీని కోరారు.

# దళిత బిడ్డను అవమానిస్తే ఖబడ్దార్

**స్పీకర్ గడ్డం ప్రసాద్ పై వ్యాఖ్యలపై గ్యారాల ఫైర్**





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్,జి.ఎస్. సేవాసమితి చైర్మన్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కుంట్లూరు గ్రామం నుంచి కుంట్లూరు చౌరస్తా వరకు బాటసింగారం సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, పెద్ద అంబర్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండుగల రాజు, కుంట్లూరు డివిజన్ అధ్యక్షులు భీమగోని భాస్కర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుప్రసేనారెడ్డి, జయప్రకాష్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె.లాల్ మహమ్మద్,బ్యానర్ చేత పట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేసేందుకు గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని ఆయనతో పాటు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను అరెస్టు చేసి హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**స్పీకర్‌పై వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు**

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. దళిత సమాజ ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ నేతలకు ఇక ఆటలు సాగవు:**

పోలీసులపై దాడులు, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బీఆర్ఎస్ నేతలకు తగదని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు దొరల గడీల పాలనను కోరుకోవడం లేదని, ప్రజాస్వామ్య తెలంగాణలో ప్రజలే నిర్ణయాధికారులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తమ వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు రాజ్ కుమార్, పాలడుగు నాగార్జున, సురేష్, సీనియర్ నాయకులు ఎరుకల భాస్కర్ గౌడ్, చేగూరు వెంకటేష్, రాజేంద్రప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్, నర్సింగ్ శ్రీనివాస్ రెడ్డి, సుర్వి ప్రవీణ్ గౌడ్, గిరీష్ మహంత,గుడ్ల రవి, శివ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం.. మైనార్టీలకు భరోసా

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**16 మందికి రూ.8 లక్షల ఆర్థిక సాయం.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**



**చేవెళ్ల, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** మైనార్టీ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ గేట్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ మైనార్టీ పథకం కింద నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఒక మున్సిపాలిటీ పరిధిలోని 16 మంది మహిళా లబ్ధిదారులకు 50 వేల చొప్పున రూ.8 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు, అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఆర్థిక సాయం వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రామచంద్రయ్య గౌడ్, రవి, మల్లారెడ్డి, జ్యోతి, పామెన రాములు, సింధూర వెంకటేష్, గౌడిచెర్ల శ్రీనివాస్, జుట్టు రామస్వామి, ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, కళ్యాణి యాదగిరి, ధవల్గారి గోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, శంకర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు తీర్చిన రాగం హరి శంకర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యను తెలుసుకున్న రాగం హరి శంకర్ యాదవ్ వెంటనే స్పందించి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసి,సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకున్నారు.విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రాగం హరి శంకర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్,గద్దర్ రాజ్, భీంరాజ్, భద్రి, సాయిరాం,రవికుమార్,అరుణ్, అంజి,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ డివిజన్‌లో వీధి దీపాలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు

**జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలి**

**కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రామచంద్ర నగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ లోని మోహన్ రెడ్డి నగర్, బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ , బృందావన్ కాలనీ, లాల్ బహదూర్ నగర్,వడ్డెర బస్తీ, ఆదర్శనగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతం, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలు వీధి దీపాలు లేక తీవ్ర అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయని కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాటేదాన్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు చీకటి తోడవడంతో విషపురుగులు, పాములు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు డ్రైనేజీ, నిలిచిన నీటి కారణంగా దోమల తీవ్రత పెరిగి, చిన్న పిల్లలు, వయోవృద్ధులు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం అత్యంత విచారకరం అన్నారు. వీధిదీపరు లేకపోవడం వల్ల దొంగతనాలు కూడా పెరిగిపోయాయి అన్నారు.

ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు మరియు పోలీసు శాఖ వెంటనే స్పందించి, ఆయా కాలనీలతో పాటు శివరాంపల్లి రైల్వే స్టేషన్ మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పోలీసు పెట్రోలింగ్ పెంచి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తగిన భద్రత కల్పించాలని కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ , గుమ్మడి మైసి రెడ్డి , గంజి రాజు , కొంపల్లి జగదీష్ , కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను , అశోక్ కుమార్ , రామస్వామి , సంరెడ్డి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్




**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** నాచారం డివిజన్ కు చెందిన మరియు హెచ్ఎంటి నగర్ డివిజన్ కు చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎం కార్యాలయం నుండి రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది.

వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు అందుకున్న వారు బన్నెపాక పరశురాం 42,000, టీ రేఖ 37500, బి శశిరేఖ 54000, అది తెలిపారు

# గౌరెల్లి స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

**అబ్దుల్లాపూర్‌మెట్ సెప్టెంబరు 09 (ప్రజాజ్యోతి):** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గౌరెల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, శివాలయంలో ఈ నెల 11న (శుక్రవారం) ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు తెలిపారు. శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి హోమం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కుటుంబంలో సౌభాగ్యం, ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని సంకల్పంతో ఈ ప్రత్యేక హోమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీ హోమం, కుంకుమార్చనలో పాల్గొనే భక్తులు మంగళహారతి కలశం, చెంబు, కొబ్బరికాయలు, తమలపాకులు, విడిపూలు, పండ్లు




తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు రూ.1,000 రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రకారం లక్ష్మీదేవి ఆరాధనతో సంపద, సౌభాగ్యం, కుటుంబ శాంతి కలగాలని, శుభకార్యాలు, నూతన గృహప్రవేశం, వ్యాపారం, విద్య, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ పేర్కొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ ఛైర్మన్ నెల్లూరి రాజు, వైస్ ఛైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు గ్యార దివ్యదాస్, నీరుడి రాజు, చిట్టి గారి రాజేష్‌గౌడ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీదేవి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈజెఏసి - హైదరాబాద్ జిల్లా

### ఛలో హైదరాబాద్ కార్యక్రమం తాత్కాలిక వాయిదా

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్ కుమార్ కన్వీనర్ ఎమ్.బి. కృష్ణ యాదవ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టీజీఈజెఏసి రాష్ట్ర నాయకత్వంతో సమగ్రమైన చర్చలు జరిపారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలను పరిగణనలోకి తీసుకుని, ఈ నెల 10న జరగబోయే “ఛలో హైదరాబాద్” పిలుపును ఉపసంహరించుకోవాలని లేదా వాయిదా వేసుకోవాలని సీఎస్ కోరారు. ఉద్యోగుల ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వం తరఫున సాధ్యాసాధ్యాలపై ఈ నెల 18/09/2026 నాటికి రాతపూర్వక సమాధానం ఇస్తామని,అదే రోజున మరొకసారి ఉన్నత స్థాయి చర్చల సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చారు. ప్రభుత్వ విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర టీజీఈ జేఏసీ నాయకత్వం అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో అన్ని అనుబంధ సంఘాల నాయకుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం, ప్రభుత్వానికి కొంత



సమయం ఇవ్వడమే సరైనదిగా భావించి,10/09/2026 నాడు నిర్వహించాల్సిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రభుత్వంతో ఈ నెల 18న జరిగే చర్చల అనంతరం, 19/09/2026 నాడు టీజీజెఏసి మరొకసారి సమావేశమై ప్రభుత్వ రాతపూర్వక హామీలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ కుమార్, కృష్ణ యాదవ్ మాట్లాడుతూ...ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తాము హైదరాబాద్ జిల్లా పరిధిలోని వివిధ కార్యాలయాలు, యూనిట్లను సందర్శించినప్పుడు ఉద్యోగుల నుంచి లభించిన అపూర్వ స్పందనకు, మద్దతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఉద్యోగులు చూపించిన ఈ ఐక్యతే ప్రభుత్వాన్ని చర్చలకు ముందుకు వచ్చేలా చేసిందని, మున్ముందు కూడా టిజిఈ జేఏసీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమానికి ఇదే రకమైన సహకారాన్ని అందిస్తూ,ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని కోరారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించాలి:

### డీసీపీ యోగేష్ గౌతమ్

- మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.. డీజేలు, మద్యం, వివాదాస్పద కార్యక్రమాలకు నో
- భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు.. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం
- నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి

**మొయినాబాద్: సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని చేవెళ్ళ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ సూచించారు. చేవెళ్ళ జోన్ పరిధిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర పూర్తి వివరాలను తెలంగాణ పోలీస్ శాఖకు సంబంధించిన ప్రోటోకాల్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని అనుమతులు పొందాలని సూచించారు. సంబంధిత శాఖల అనుమతులు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని తెలిపారు.






షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన వైరింగ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అగ్నిమాపక సిలిండర్లు, నీటి బకెట్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీసీపీ సూచించారు. మండపంలో 24 గంటలు వాలంటీర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదని తెలిపారు. మండపాల వద్ద డీజేలు, మద్యం, మత్తు పదార్థాలు, పేకాట, అసభ్యకర నృత్యాలు, వివాదాస్పద ప్రసంగాలు, ఇతర మతాలను కించపరిచే వ్యాఖ్యలు, పాటలు, నినాదాలకు తావివ్వరాదని హెచ్చరించారు. రాజకీయ, మత విద్వేషాలకు దారితీసే పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసులు సూచించిన మార్గాలు, సమయాలను తప్పనిసరిగా పాటించాలని, చిన్నారులను నిమజ్జన కార్యక్రమాలకు పంపకుండా పెద్దలు వెంట ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వివాదాలకు దారితీసే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని కోరారు. ప్రతి మండపంలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు చేవెళ్ళ జోన్ పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు, సహకారం అందిస్తారని డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో చేవెళ్ళ ఏసీపీ కిషన్, మొయినాబాద్ ఎస్‌హెచ్‌ఓ వై. మల్లికార్జున్ రెడ్డి, శంషాబాద్, చేవెళ్ళ, శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓలు, ఎస్‌ఐలు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖలో మట్టి గణపతుల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ గాను మట్టి వినాయకుడిని పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ, పండుగలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాద్యతాయుతంగా జరుపుకోవాలని అన్నారు. జల వనరుల పరిరక్షణ కాలుష్య నివారణకు కేవలం మట్టి గణపతి మాత్రమే పూజించాలని పేర్కొన్నారు. ఈ ఉచిత గణపతి ప్రతిమల కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు



# చేవెళ్లలో అభివృద్ధికి బాటలు

### రూ.28.5 కోట్లతో సీసీ రోడ్లు.. అండర్‌డ్రైనేజీ పనులు
### ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో నిధుల మంజూరు
### చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి





**చేవెళ్ల, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.28.5 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏళ్లుగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు ఈ పనులతో పరిష్కారం లభించనుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం 18వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్లతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే అన్ని వార్డుల్లో పనులు ప్రారంభిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, కాంట్రాక్టర్లు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ లతో భూగర్భ జలాలు పెంపు

### ఎంపీడీవో రాధారాణి



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** రైతులు వ్యవసాయ క్షేత్రాలలో ఫారం పాండ్ ( వ్యవసాయ నీటి కుంటలు) లను ఏర్పాటు చేసుకోవడంతో రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. మల్కీజుగుడలో కొనసాగుతున్న ఫారం పాండ్ పనులను ఎంపీడీవో సందర్శించి పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాల్లో లోతట్టు ప్రాంతాలలో ఫారం పాండ్ లు నిర్మించుకోవడంతో పరిసరాల్లోని ఎత్తు పల్లాల ద్వారా నీరు ప్రవేశించి కుంటలోకి నీరు చేరుతుందని చెప్పారు. వీటి వల్ల భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. ఫారం పాండ్ నిర్మాణాలకు రైతులు ముందుకు రావాలన్నారు. ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, టిఏ కృష్ణమాచారి ఇతరులు ఎంపీడీవో వెంటనున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు మనవరాలి తొట్టెల కార్యక్రమం బుధవారం వెంకట్రావుపేటలోని పద్మ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి రఘు రాములు యొక్క కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామ్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ తలకొండపల్లి మండల అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,యాట నరసింహ, పలువురు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ లో జీవిఆర్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సెప్టెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించిన ట్రైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2026 జాతీయ స్థాయి కరాటే పోటీలలో జీవిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించి ప్రతిభను చాటుకున్నారు. కుమితే,కటా విభాగాల్లో కలిపి 15 బంగారు పతకాలు,12 రజత పతకాలు, 25 కాంస్య పతకాలు- మొత్తం 52 పతకాలను జీవిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు సాధించి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు.
ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విద్యార్థులను అభినందిస్తూ, క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని అన్నారు క్రీడా రంగంలో కూడా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ అచ్యుతదేవి మాట్లాడుతూ జీవితంలో కేవలం విద్య మాత్రమే సరిపోదని, విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి విద్య, క్రీడలు రెండూ అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి,అకాడమీ బ్లాక్ బెల్ట్స్ అమృత రెడ్డి,గణ సంతోషిని రెడ్డి,వెంకట్ రెడ్డి, ద్వైత, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండలంలో అర్హుల ఓట్లు ఒక్కటి కూడా గల్లంతు కావొద్దు

**రాంపూర్ గ్రామసభలో రెవెన్యూ సిబ్బందితో కలిసి తహసిల్దార్ పర్యటన.... ఎస్ఐఆర్ నోటీసులపై అవగాహన**

**గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత**







**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండలంలోని అర్హుల ఓట్లు ఒక్కటి కూడా గల్లంతు కావొద్దని తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్ కుమార్ అన్నారు.మండలంలోని రాంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో (ఎస్ఐఆర్) పై గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా తహసీల్దార్ కే.రమేష్ కార్యాలయాల బృందం విచ్చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ..ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన ప్రత్యేక సవరణ ప్రాముఖ్యతను వివరించారు .గ్రామంలో ఉన్న అర్హులందరి ఓటు పదిలంగా ఉండేటట్లు బూత్ స్థాయి అధికారులు,గ్రామ పెద్దలు సహకరించి ఓట్లు తొలగిపోకుండా చూడాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు,తప్పుల సవరణ,మరణించిన వారి పేర్ల తొలగింపుపై అవగాహన కల్పించారు.అన్ని గ్రామాలతో పోలిస్తే రాంపూర్ గ్రామంలో ప్రత్యేక సవరణలో మంచి ఫలితాలు ఉన్నాయని గ్రామ సర్పంచ్ ని,బూత్ స్థాయి అధికారులను అభినందించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ ,ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని తెలుసుకొని అక్కడికి వెళ్లి పరిశీలించారు.ఆ భవనాలను త్వరగా కూల్చివేసి విద్యార్థులకు ఎలాంటి హానికర విషపురుగులు మరియు ఇతర సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అంతకుముందు గ్రామసభలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు తహసీల్దార్ రమేష్,గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మరియు పాలకవర్గం చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,కార్యదర్శి రవీందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్,శ్రావణ్ కుమార్,గ్రామ పంచాయతీ అధికారి శ్రీశైలం,క్షేత్ర సహాయకుడు నరసింహ,మండల అభివృద్ధి కార్యాలయాల సిబ్బంది,వార్డు సభ్యులు కాకి రాము,సునీత కృష్ణయ్య,లాలమ్మజంగయ్య,తిక్కల జంగయ్య, పెరుమాండ్ల నరేష్,మాజీ సర్పంచులు,మాజీ మండల ప్రాదేశిక సభ్యులు,మాజీ ఉప సర్పంచులు,మాజీ వార్డు సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఏఎన్ఎం రేవతి,ఆశా కార్యకర్త జంగమ్మ,గ్రామ యువకులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన తలకొండపల్లి విద్యార్థిని హర్షితకు ఘన సన్మానం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమల్ల రాజేందర్ జ్యోతి దంపతుల కుమార్తె పెరుమల్ల హర్షిత జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ లో సీటు సాధించింది.నిరుపేద కుటుంబం నుండి వచ్చి,కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది.తలకొండపల్లి మండలానికి చెందిన విద్యార్థిని వైద్య విద్యలో ప్రవేశం పొందడం మండలానికే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు శానమోని పాండు,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థినిని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత వైద్యురాలిగా ఎదిగి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాండు ప్రసాద్,తిరుమణి రవి గౌడ్,పెరుమాండ్ల రాజు,బాలకృష్ణ,శ్రీను,సిద్దయ్య,ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రంలో 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ప్రారంభ కార్యక్రమానికి సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బాటలు వేయవచ్చని అన్నారు.క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లలిత జ్యోతయ్య,జంగారెడ్డిపల్లి సర్పంచ్ పస్పుల మల్లేష్,వార్డు సభ్యులు పెరుమాండ్ల జంగయ్య,పోతుగంటి కుమార్,తుమ్మ నర్సింహా,కటికెల లింగం యాదవ్,దుగ్గాపురం రవి,అశ్వ బాలరాజ్,పెరుమాండ్ల రాములు,పెరుమాండ్ల వాసు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతుల ఆగ్రహం ఉవ్వెత్తున.. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి





**శంకర్‌పల్లి సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి)**శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దటూర్ గ్రామంలో దళిత రైతుల భూ పోరాటం మరోసారి ఉధృతం. ఏళ్లుగా న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమకు న్యాయం జరగలేదని బాధిత రైతుల ఆవేదన వ్యక్తం చేశారు

తమను మోసం చేశారని ఆరోపిస్తూ బలం రెడ్డి శ్రీనివాస్, వై.వి. విక్రాంత్ రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి కోరారు దళిత రైతుల భూముల వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల అండ లేకుండా నిష్పాక్షిక విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు పన్నాలాల్‌కు సంబంధించిన సుమారు 200 ఎకరాల భూమిపై సమగ్ర దర్యాప్తు చేయాలని 50 మంది బాధిత రైతుల డిమాండ్. సర్వే నంబర్లు 240, 241, 249కు ఓఆర్‌సీలు జారీ చేసిన ప్రక్రియపై స్వతంత్ర సీబీఐ విచారణ జరపాలని కోరిన రైతులు విచారణ పూర్తికాకుండానే ఎన్‌హెచ్‌ఆర్‌సీకి నివేదిక ఎలా సమర్పించారని అధికారులను ప్రశ్నించిన బాధితులు. అక్రమ ఆక్రమణలు, భూ మోసాలపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్. జి.ఓ. 111 నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్లు ఆరోపిస్తున్న గ్రానైట్ ప్రహరీ గోడలు, కమర్షియల్ షెడ్లు, ఇతర నిర్మాణాలను కూల్చివేయాలని తెలిపారు రైతుల భూములను తిరిగి అప్పగించి, ఎస్సీ రైతుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని అధికారులను కోరగా

టీఆర్ఎస్ఏ అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సంబంధిత డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణకు ఫిర్యాదును అందించారు రాష్ట్ర ప్రభుత్వం, హెచ్‌ఎండీఏ, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ, జిల్లా కలెక్టర్, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ ఎస్సీ కమిషన్, ఎన్‌హెచ్‌ఆర్‌సీ తదితర 25 ప్రభుత్వ విభాగాలు, సంస్థలకు ఫిర్యాదు ప్రతులు పంపినట్లు తెలిపారు. దళిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు స్పష్టంచేశారు, నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు త్వరలోనే హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని బాధిత రైతులు అన్నారు.

# సభాపతిని అవమానిస్తే ఊరుకోం!

**అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీల సభ్యత్వం రద్దు చేయాలి**

**కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్**



**చేవెళ్ల, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, నవీన్‌రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. సభాపతి పదవిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం శాసనసభ ఔన్నత్యాన్ని అవమానించడమేనని ఆయన అన్నారు. బాధ్యతాయుత పదవుల్లో ఉన్న ఎమ్మెల్సీలు రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి శాసన సభాపతి పదవిలో ఉండటాన్ని అవమానించే ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీల వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసనసభ గౌరవానికి విరుద్ధంగా ఉన్నాయని ఎర్రగోపాల్ యాదవ్ విమర్శించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీల సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉందన్నారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటి రాజ్యాంగ పదవులను అవమానించే స్థాయికి చేరకూడదని సూచించారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**ఎస్సై సతీష్ కుమార్**

**ఉత్సవ నిర్వాహకులతో సమావేశం దిశా నిర్దేశం**

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి**



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ఈ ఏడాది గణేష్ నవరాత్రోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై సతీష్ కుమార్ చెప్పారు. బుధవారం పోలీస్ స్టేషన్లో గ్రామాల్లోని గణేష్ ఉత్సవాలపై ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు జాగ్రత్తలు వహించాలన్నారు. ఉత్సవాలకు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ప్రధానంగా మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. మండపాల వద్ద విద్యుత్ తో ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఏ అల్లర్లకు తావు ఇవ్వొద్దని సీసీ కెమెరాలు ఏర్పాట్లు అత్యంత ఆవశ్యకమన్నారు. రాకపోకలకు ఎక్కడ ఆటంకం జరగకుండా నిర్దిష్టమైన ప్రదేశంలో మండపాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మితిమీరిన డిజె సౌండ్లను నియంత్రించాలన్నారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు.

# చుక్కాపూర్ లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా జరిగాయి.గ్రామంలోని పోచమ్మ,మైసమ్మ ఆలయాల వద్ద మహిళలు బోనాలు సమర్పించి,గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు,కుంకుమ పూజలు నిర్వహించారు.డప్పు చప్పుళ్లు,కోలాటాల నడుమ మహిళలు బోనాలతో ఆలయాలకు చేరుకున్నారు.ఈ వేడుకల్లో చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏరువ రాజలింగం,గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్,మాజీ కాంటెస్టెంట్ అభ్యర్థి కొప్పు యాదయ్య,మాజీ వార్డు మెంబర్ కాలూరి నరసింహ,చుక్కాపూర్ మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,యువకులు బైకాని జంగయ్య,కాడిగా మధు,నాగోజు లక్ష్మీపతి,గొడుగు నాని,కాలూరి నరేష్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో సి ప్రోగ్రామ్మింగ్ డే గా డెన్నిస్ రిచీ జయంతి కార్యక్రమం నిర్వహణ



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లోని కంప్యూటర్ సైన్స్ ఉ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో సి భాష సృష్టికర్త డెన్నిస్ రిచీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9, 2026న సి ప్రోగ్రామ్మింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ రంగానికి డెన్నిస్ రిచీ అందించిన విశిష్ట సేవలను, ఆధునిక కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అభివృద్ధిలో సి భాష పోషించిన కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ఆపరేటింగ్ సిస్టమ్స్, సిస్టమ్ సాఫ్ట్‌వేర్, ఎంబెడెడ్ సిస్టమ్స్‌తో పాటు కృత్రిమ మేధస్సు (ఏ ఐ) రంగంలో కూడా సి భాష వినియోగం గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సి ప్రోగ్రామ్మింగ్ ఛాలెంజ్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఎ. అక్షయ (ద్వితీయ సంవత్సరం), ద్వితీయ బహుమతి ఎస్. మౌనిక (ద్వితీయ సంవత్సరం) తృతీయ బహుమతి కె. మానస (చివరి సంవత్సరం) సాధించారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఎస్. యమునా రాణి,అధ్యాపకులు శ్రవంతి, అకాడమిక్ కోఆర్డినేటర్, కామర్స్ విభాగాధిపతి డా. కె. గీత, కామర్స్ విభాగాధిపతి డా. సత్యనారాయణ, గణితశాస్త్ర అధ్యాపకురాలు కె. శ్రవంతి తదితరులు అభినందించారు. విద్యార్థుల్లో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించడానికి, సి భాషపై మరింత ఆసక్తిని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. అధ్యాపకులు మరియు విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బస్సును యధావిధిగా నడపాలని వినతి అందజేత

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో వినతి



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు మహేశ్వరం డిపో మేనేజర్ ప్రకాష్ రావును ను కలసి వినతి అందజేశారు. గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని యధావిధిగా కొనసాగించాలని వినతి ద్వారా మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. చార్మినార్ నుంచి తాడిపర్తికి గత 30 ఏళ్లుగా ఉన్న బస్సు రూట్ మార్చడం వల్ల నగరానికి వెళ్లే కూలీలు, రైతులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్సు యధావిధిగా నడపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్.. ప్రయాణికుల సౌకర్యార్థమై బస్సును యధావిధిగా నడుపుతామన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు స్వర్ణలతకు ఘన సన్మానం

శ్రీ రామ్ నగర్ సర్పంచ్ ఏర్పుల గీతా మహిపాల్



**మొయినాబాద్ :సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరాంనగర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాఠశాల ఎస్ జి టి ఉపాధ్యాయురాలు శ్రీమతి పి, స్వర్ణలతను పాఠశాల అభివృద్ధి కమిటీ ముఖ్య సలహాదారు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏర్పుల గీతా మహిపాల్ ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులను సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వద్ద వినోద పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రముఖ కవి, రచయిత కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలను నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుమలత మహేంద్ర రెడ్డి, పాఠశాల అభివృద్ధి సలహాదారు ఎరుల మహిపాల్, వార్డు సభ్యులు అమరేందర్ రెడ్డి, కమ్మదనం రమేష్, ఇంద్రపాటి ప్రభాకర్, రజినీకాంత్, ప్రవీణ్, సెక్రటరీ సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు సుజాత, శ్రీలత, స్వప్న, సంధ్య, మండల సి సి మల్లేశ్, వి ఏ వో బుక్ కీపర్ నర్సింహ, ప్రధానోపాధ్యాయులు సి, జంగయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాసనసభ ను సందర్శించిన ఉప్పల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు




**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో బిఏ విద్యార్థు లందరికి ప్రత్యేకమైన శాసన సభ సందర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్శన లో విద్యార్థులు ప్రత్యక్షంగా సభా కార్యక్రమాల పరిశీలన చేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ యొక్క ప్రాధాన్యతను అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజనీతిశాస్త్ర విభాగాధిపతి పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సభలో జరుగుతున్న చర్చలు, ప్రశ్నోత్తరాలు, తీర్మానాలు, బిల్లుల ప్రవేశపెట్టడం వంటి అంశాలను ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను ఎలా ప్రతిపాదిస్తారు, ప్రభుత్వ విధానాలను ఎలా సమీక్షిస్తారు అనే విషయాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారని తెలిపారు. ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డా.ఎన్. రాజశ్రీ మాట్లాడుతూ,"శాసనసభ ప్రజాస్వామ్యానికి హృదయం. విద్యార్థులు ప్రత్యక్షంగా సభా కార్యక్రమాలను గమనించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ సూత్రాలు, ప్రజా పాలన పద్ధతులు గురించి లోతైన అవగాహన పొందుతారుఅని పేర్కొన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ "సభలో జరిగే చర్చలు, వాదనలు, నిర్ణయాలు మన దేశ పరిపాలనలో ఎంత ముఖ్యమైనవో ప్రత్యక్షంగా తెలుసుకున్నాం" ఇది మా విద్యా ప్రయాణంలో ఒక మైలురాయి అని తెలిపారు. తెలుగు అధ్యాపకులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ శాసనసభ ప్రజాస్వామ్యానికి హృదయం ప్రజల స్వరానికి ప్రతిధ్వని. అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, జల్దా విశ్వనాథ్ కుమార్, పి.సూర్య, నౌషీనా ఫర్హీన్ మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. శాసనసభ సందర్శన విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

ాముఖ్య అతిథిగా విచ్చేసిన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి గారు

భారీగా పాల్గొన్న భక్తులు, డివిజన్ నేతలు



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** నేడు శ్రావణ మాస శివరాత్రి సందర్భంగా హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8లోని వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో రుద్రాభిషేకం, రుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం, ఆలయ పూజారులు, ఈవో ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం, ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులకు స్వయం గా అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో టెంపుల్ ఈవో నరేష్ , ఆలయ కమిటీ చైర్మన్ గొరిగే మల్లేశం ,ధర్మ కర్తలు రాజు నాయక్, శ్రీకాంత్ రెడ్డి కృష్ణా రెడ్డి,డివిజన్ కాంగ్రెస్ నాయకులు ధర్మా నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,సుమన్ నాయక్, మహిళా నాయకురాలు తేజావత్ జ్యోతి,సీన,కళ్యాణ్, శివ, దినేష్, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలం నడుమ ఎస్జిఎఫ్ క్రీడలు ప్రారంభం

క్రీడలతో సందడి చేసిన పాఠశాల క్రీడాకారులు

క్రీడలతో క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తు

పిడి పిఈటిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాబేర్

జోనల్ స్థాయిలో పాల్గొననున్న మండల స్థాయి విజేతలు

ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ నాయక్



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేలా 70వ ఎస్జిఎఫ్ క్రీడలు.. క్రీడాకారుల, నిర్వాహకుల కోలాహలం నడుమ సెయింట్ గ్రిగోరియస్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఇన్చార్జి పిడి భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల క్రీడాకారులు క్రీడలతో సందడి చేశారు. ప్రారంభోత్సవంలో పాఠశాల డైరెక్టర్ థామ్సన్, ప్రిన్సిపల్ ఆంటోనీ, పిడి పిఈటిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో 14 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందించడంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సాబేర్ చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలతో పాటు అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడా సామాగ్రి కొనుగోలు కోసం ఏటా రూ. 25 వేలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని భాస్కర్ నాయక్ చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్, మల్లేశ్, యాదమ్మ, మల్లయ్య, శ్రీనివాస్, జ్యోతిరాణి, వంశీ, అంజి, శ్రీను, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనగర్,లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో అభివృద్ధి పనులు

ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లోని సత్యనగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్ డివిజన్‌లో మురుగునీటి సమస్య పరిష్కారానికి మరియు ప్రజల సౌకర్యార్థం అధికారిక మంజూరు లేకపోయినప్పటికీ, ప్రజా సమస్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్‌తో ప్రత్యక్షంగా మాట్లాడి సుమారు 150 మీటర్ల డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అదనంగా వేయమని కోరిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్.ప్రధాన రోడ్డుపై అక్రమంగా నిర్మించిన షెడ్డు వల్ల డ్రైనేజ్ పైప్ లైన్ వేయడానికి ఇబ్బంది కలుగుతుండటం తో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ షెడ్డును తొలగించాలని కోరాము.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఉ ఎస్ బి (జలమండలి) ఏ ఈ రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వినయ్ స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిగిలిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది.

# ఉపాధ్యాయులను సన్మానించిన శంకర్‌పల్లి మాజీ సర్పంచ్, వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్‌నగర్ వార్డులో గల ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులను బుధవారం మాజీ సర్పంచ్, వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అని గుర్తు చేశారు. గురువులను గౌరవించడం మన సంప్రదాయం, మన బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాము, రాకేష్, కన్న, పాషా, తరుణ్, వంశీ, సన్నీ, మణి, శ్రీరామ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి,

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎం స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కు పలు కాలనీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది,సాయిరాం నగర్ కాలనీలోని పలు సిసి రోడ్లు, ఇందిరానగర్ కాలనీలోని సిసి రోడ్డు ప్రశాంత్ నగర్ కమ్యూని టీ హాల్ ప్రధాన రహదారి అయిన సిసి రోడ్డు, చిల్కానగర్ బొడ్రాయి ఎదురుగా ఉన్న వీధుల్లో కుమ్మరి కుంట లోనీ రోడ్ నెంబర్ 3 లో సాంక్షన్లు పూర్తి అయిన టెండర్లు పెట్టకుండా కాలయాపన జరుగుతున్నదని వాటికి వెంటనే టెండర్లు పెట్టి సీసీ రోడ్డు పనులను త్వరత గతిన ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వారిని కోరడం జరిగింది.అదేవిధంగా శానిటేషన్ జివిపి పాయింట్ల వద్ద చెత్త చెదారం అలాగే ఉండి పోతున్నాయని ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వెంటనే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని వీలైనంత తొందరగా ఉదయం 9 గంటల లోపే క్లియర్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలం గా స్పందించిన డిప్యూటీ కమిషనర్ వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో డిఈ వెన్నెల గౌడ్, శానిటేషన్ డి ఈ నీలిమ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి జల్లి మోహన్, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు.

# కూతురు పుట్టిన రోజును సేవా కార్యక్రమంతో జరుపుకున్న బొల్లి దంపతులు





**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన బొల్లి మాధవి రమేష్ దంపతులు తమ కూతురు బొల్లి కన్మణి పుట్టిన రోజును బుధవారం ఘనంగా నిర్వహించారు.తమ బిడ్డకు చిన్నప్పటి నుంచే సేవా గుణం అలవడాలన్న ఉద్దేశంతో కల్వకుర్తిలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.అక్కడ ఉన్న వృద్ధులకు 50 కిలోల బియ్యం,పండ్లు అందజేసి,వారితో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.వృద్ధుల ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం విద్యానగర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పలకలు,నోట్ బుక్స్,చార్ట్స్ పంపిణీ చేశారు.పిల్లల చదువుకు తమ వంతు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని దంపతులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆంజనేయులు,వృద్ధాశ్రమ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసు నమోదు చేయాలి

### మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి

**మొయినాబాద్ :సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మొయినాబాద్ సీఐకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలిఈ సందర్భంగా దారెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రజాదరణ కలిగిన నాయకుడని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యే కేసీఆర్ మరణాన్ని కోరుకుంటున్నానంటూ వ్యాఖ్యలు చేయడం అహంకారానికి, సంస్కారహీనతకు నిదర్శనమని విమర్శించారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి సమాజంలో ద్వేషం, ఉద్రిక్తతలకు దారితీసేలా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే



అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, అంజయ్య గౌడ్,షాబాద్ ప్రవీణ్ ,డప్పు రాజు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు.. మేడ్చల్ మల్కాజ్గిరి సాంస్కృత సేన అధ్యక్షులు దుడ్డు రాహుల్ తీవ్ర ఖండన

**దుండిగల్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకర, అనుచిత వ్యాఖ్యలను మేడ్చల్ మల్కాజ్గిరి సాంస్కృతి సేన అధ్యక్షులు దొడ్డు రాహుల్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్‌ను, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం ఏ సంస్కృతికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగత విమర్శలు, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ప్రసన్నకుమార్ మండిపడ్డారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత స్థాయికి దిగజారి కుటుంబ సభ్యులను సైతం అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ప్రజలు సహించబోరని ఆయన హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రజలకు, స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. దళితుల గౌరవం, ఆత్మగౌరవం విషయంలో ఎవరైనా హద్దులు దాటితే ప్రజలు చూస్తూ ఊరుకోరని దుడ్డు రాహుల్ స్పష్టం చేశారు. ఇలాంటి అవమానకర రాజకీయాలకు ప్రజలే సరైన సమాధానం చెబుతారని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు ప్రజల తీర్పు గట్టిగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.
ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ వ్యవస్థలకు గౌరవం ఇచ్చే



సంస్కృతిని అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని దుడ్డు రాహుల్ హితవు పలికారు.

# బీఆర్ఎస్ పార్టీనీ దళితులే బొంద పెడతారు

### డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

### స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ కదం తొక్కిన కాంగ్రెస్ నేతలు

### తుంకుంట లో వేలాది మందితో ఆత్మగౌరవ ప్రదర్శన

**శామీర్ పేట్, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి)**దదళిత ద్రోహి కెసిఆర్ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీనీ దళితులే బొంద పెడతారని డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాత మధు, నవీన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శామీర్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు. దొంగల మైసమ్మ చౌరస్తా నుంచి తూముకుంట వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డప్పుల దరువులతో ర్యాలీ నిర్వహిస్తూ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తూముకుంట చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. స్పీకర్ పదవిని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, సంబంధిత ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో చేపట్టిందని అన్నారు. అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్,గజ్జెల కాంతం,మున్సిపల్ ఛైర్పర్సన్ కంతం



శిరీష కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేటలో గ్రామ సంపద దోపిడీ. .ప్రభుత్వ భూమిలో ఇష్టారాజ్యంగా మట్టి తరలింపు

**తలకొండపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో గ్రామ సర్పంచ్ ఇమ్మిడి మహేష్ తోపాటు కొంతమంది పాలకవర్గం సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**అసలేం జరుగుతోంది?**

వెంకట్రావుపేట గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో ఉన్న విలువైన నల్ల మట్టి,గ్రావెల్ ను రాత్రి పగలు తేడా లేకుండా జేసీబీలతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు.ఇది గ్రామ పంచాయతీ పరిధిలోని ఖనిజ సంపదను నిబంధనల ప్రకారం దీనిని గ్రామంలోని చెరువులు,కుంటలు,రోడ్లు,పాఠశాల ఆవరణ మెరమ్మతులకు వాడాల్సి ఉండగా, హైదరాబాద్లో మని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లు,ఇటుక బట్టీలకు అధిక ధరకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.గ్రామ సర్పంచ్ ఇమ్మిడి మహేష్ తోపాటు కొందరు పాలకవర్గం సభ్యులు కూడా సహకరిస్తూ గ్రామ ఖనిజ సంపదను ఖూని చేస్తున్నట్టు గ్రామంలో,మండలంలో గుసగుసలు వినబడుతున్నాయి.

**తీర్మానం పేరుతో అక్రమాలకు తెర?**

వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ ఇమ్మడి మహేష్ అధ్యక్షతన జరిగిన గ్రామ పంచాయతీ తీర్మానంలో పెద్దకుంట చెరువు మట్టిని అమ్మి వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు.అయితే ఈ తీర్మానాన్ని అడ్డుపెట్టుకుని సర్వే నెం.214 లోని ప్రభుత్వ భూమిలో కూడా తవ్వకాలు జరుపుతూ అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.తవ్వకాల వల్ల అక్కడ 15 నుండి 20 అడుగుల మేర గుంతలు ఏర్పడి ఆకాశం ఉందని పర్యావరణానికి నష్టం



వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరిగేషన్ ఈఈ సైతం మట్టి మాఫియా కు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణ?**

ఈ అక్రమ తవ్వకాల వెనుక తలకొండపల్లి ఇరిగేషన్ శాఖ అధికారుల హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.పెద్దకుంట చెరువు పరిధిలో మట్టి తవ్వకాలకు తలకొండపల్లి ఇరిగేషన్ ఈఈ నుండి అనుమతి తీసుకున్నట్లు పాలకవర్గం చెబుతున్నా,అనుమతికి మించి,చెరువు పరిధి దాటి సర్వే నెం. 214 ప్రభుత్వ భూమిలో కూడా తవ్వకాలు జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై సంబంధిత ఈఈ వివరణ ఇవ్వాల్సి ఉందని,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**డిఈకి ఏలాంటి సమాచారం అందలేదంటూ అధికారి వివరణ**

ఇదిలా ఉండగా ఈ తవ్వకాలపై సంబంధిత డిఈ ని ప్రజాజ్యోతి వివరణ కోరగా,తమకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని,ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా జరిగితే విచారణ జరిపిస్తామని పేర్కొన్నట్లు సమాచారం ఇచ్చారు.అలాగే మైనింగ్ కు సంబంధించిన అధికారులకు తలకొండపల్లి ఈఈ సమాచారం అందించి తనదైన స్టైల్ లో వివరణ ఇచ్చినట్లు



డిఈ పేర్కొన్నారు.

**గ్రామస్తుల ఆవేదన:**

వెంకట్రావు పేట గ్రామానికి సంబంధించిన ఖనిజ సంపదను ఎవ్వరికి ఎలాంటి హక్కులు ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూమిలోని మట్టి మా గ్రామ అభివృద్ధికే ఉపయోగపడాలని గ్రామస్తులు చెప్పారు.కానీ గ్రామ సర్పంచ్ ఇమ్మడి మహేష్ నేనే రాజు నేనే మంత్రి అనేటట్లుగా అడ్డుపెట్టుకుని పగలు రాత్రి మట్టి తరలిస్తున్నారు.దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో గండి పడుతోందని గ్రామస్తులు ఆరోపించారు.

**అనుమానాస్పద ట్రాన్సిట్ ఫారం:**

ఈ తరలింపునకు వాడుతున్న ట్రాన్సిట్ ఫారం (నెం.ు148=జ=0084) పై కూడా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒకే ఫారంపై అనేక ట్రిప్పులు తరలిస్తున్నారని,దీని వెనుక పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు తెలుస్తోందని ఆరోపిస్తున్నారు.దీనిపై తలకొండపల్లి తహసీల్దార్,జిల్లా మైనింగ్ అధికారులు స్పందించి,సర్వే నెం. 214 ను పరిశీలించి,అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### సీఐటీయూ మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్



**మొయినాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్‌వాడీ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తూ సమాజ సంక్షేమానికి అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అరెస్టు చేసిన ఉద్యోగులను వెంటనే విడుదల చేయాలి తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ప్రవీణ్ కుమార్ అన్నారు. అరెస్టు చేసిన అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, వారి సమస్యలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి సీఐటీయూ అండగా నిలుస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు,

# గణేష్ సురక్షా సంకల్ప్- 2026

### మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ బి సుమతి ఐపీఎస్





**ఉప్పల్,సెప్టెంబర్9,ప్రజాజ్యోతి:** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 14 నుండి సెప్టెంబర్ 25 వరకు గణేష్ ఉత్సవాలు–2026 జరగనున్న నేపథ్యంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. సుమతి, ఐపీఎస్ పోలీసు అధికారులు సిబ్బందికి ఉత్సవాల నిర్వహణ, బందోబస్తు విధులు, ట్రాఫిక్ నియంత్రణ ప్రజల భద్రతకు సంబంధించి తగిన సూచనలు, సలహాలు అందించారు.

ఉత్సవాల సందర్భంగా:
శాంతియుత వాతావరణం, సామాజిక సామరస్యాన్ని కాపాడాలి.
ట్రాఫిక్ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలి.
విద్యుత్ అలంకరణలు, వైరింగ్, సౌండ్ సిస్టమ్‌లలో భద్రతా ప్రమాణాలు పాటించాలి.
అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
మహిళలు, చిన్నారులు వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి.
మద్యం, మాదకద్రవ్యాలు అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకూడదు.
నిమజ్జన సమయంలో పోలీసు సంబంధిత శాఖల మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. మన జాగ్రత్త –మన బాధ్యత –మన భద్రత.అందరం కలిసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా సామరస్యపూర్వకంగా విజయవంతం చేద్దాం అని అన్నారు

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి





**పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. గ్రామానికి చెందిన బుడుగ జంగం హన్మంతు (40) మంగళవారం రాత్రి చేపలు పట్టేందుకు వెళ్లగా, ప్రమాదవశాత్తు నీటిలో జారి మునిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం ఉదయం విషయం తెలుసుకున్న పరిగి ఫైర్ సేఫ్టీ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టి నీటిలో నుంచి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కిష్టయ్య కుమారుడు హన్మంతుగా గుర్తించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి

రాజకీయాలకు జీవితకాలం నిషేధం విధించాలి: ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సోమారపు రవి



**మోమిన్‌పేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై, ఆయన తల్లిపై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోమారపు రవి డిమాండ్ చేశారు. మోమిన్ పేట మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు హుందాతనం, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. తాతా మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించడంతో పాటు, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయాల్లో ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలకు తావులేకుండా తాతా మధుపై జీవితకాల రాజకీయ నిషేధం విధించాలని సోమారపు రవి డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడేందుకు సంబంధిత పార్టీ, ప్రభుత్వం, శాసనసభ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

# మోమిన్ పేట్ లో 70వ ఎస్జీఎఫ్ఐ పాఠశాల క్రీడలు

అండర్--14, అండర్--17 బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు

**మోమిన్‌పేట్: సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 70వ ఎస్జీఎఫ్ఐ పాఠశాల క్రీడా పోటీలు మోమిన్‌పేట్‌లో ఈ నెల 11న నిర్వహించనున్నట్లు జోనల్ సెక్రటరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఏ కె. వసంత్ తెలిపారు. మోమిన్‌పేట్‌లోని జెడ్పీహెచ్ఎస్ (బాలికల) పాఠశాల ప్రాంగణంలో అండర్--14, అండర్--17 బాలికల విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థినికి సంబంధించి సంబంధిత బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఆయా ధ్రువపత్రాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా ప్రిన్సిపాళ్లు ధ్రువీకరించి సమర్పించాలని తెలిపారు. మోమిన్‌పేట్, మర్పల్లి, బంట్వారం మండలాల ఎంఈఓలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు పోటీల్లో పాల్గొనే విద్యార్థినులకు అవసరమైన పత్రాలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జనాలకు ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి -- డీజేలు పూర్తిగా నిషేధం




**పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాలను సురక్షితంగా, ప్రశాంతంగా అలాగే పర్యావరణహితంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజలకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల కోసం ముందస్తుగా పోలీసు శాఖ అనుమతి పొందాలని తెలిపారు. ఇందుకోసం అధికారిక ఆన్‌లైన్ ఇంటిమేషన్ ఫారం ద్వారా వివరాలను నమోదు చేయాలని సూచించారు.మండపాల ఏర్పాటు సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, సరైన బారికేడింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాలు నిర్దేశిత ప్రదేశాల్లోనే నిర్వహించాలని, చెరువులు, కుంటల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక శబ్దంతో కూడిన డీజేలు, హై-డెసిబెల్ సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు.అలాగే ఊరేగింపుల సమయంలో అత్యవసర సంప్రదింపు నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి శాంతిభద్రతలను కాపాడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# వినాయక మంటపల వద్ద సీసీ కెమెరాల నిఘా ఉండాలి

-పీస్ కమిటీ సమావేశంలో రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పలు గ్రామాలకు చెందిన గణేష్ మంటపలా నిర్వాహకులతో కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక (పీస్ కమిటీ )సమావేశాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహించే వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని అన్ని గ్రామాలలో జరుపుకునే గణేష్ ఉత్సవాలను అందరు సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించాలని ఆయా గ్రామాలకు చెందిన గణేష్ మంటపాలా నిర్వాహకులకు సూచించారు. వినాయక చవితి మండపం వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా మంటపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ముఖ్యంగా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు సూచించాము. అలాగే డీజే సౌండ్‌లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన గణేష్ మంటపాల నిర్వాహకులు యువకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వెంకటయ్య మృతి



**బషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశింపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతకింది వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంకటయ్య మృతితో కాశింపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన అంత్యక్రియలు గురువారం కాశింపూర్ గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు, పలువురు రాజకీయ నాయకులు,బంధువులు, సన్నిహితులు వెంకటయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# కరెంట్ షాక్ తో ఆవు మృతి



**దోమ సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి ) :** ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు షాక్ కు తగిలి ఆవు మృత్యువాత పడింది.దోమ మండల పరిధిలోని పలుగు తండా గ్రామపంచాయతీ కుమ్మరి కుంట తండా లో బుధవారం ఈ ఘటన జరిగింది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఆవు కనిపించకపోవడంతో వెతుకున్న యజమాని కేతవత్ తుల్చా నాయక్ కి ట్రాన్స్ ఫార్మర్ వద్ద విగతజీవిగా పడి ఉన్న ఆవు కనిపించింది. దీంతో కుటంబానికి ఆధారంగా ఉన్న ఆవు మృత్యువాత చెందడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆవు విలువ సుమారు రూ. 50 వేలు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు తుల్చ నాయక్ కోరారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ముందు నిరసనలు

స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్సీలను అనర్హులుగా ప్రకటించాలి

ప్రజాసంఘాల నాయకుల డిమాండ్




**తాండూరు సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :-** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించిన ఎమ్మెల్సీ తాత మధు తోపాటు మరో ఎమ్మెల్సీని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ పట్టణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు పై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అత్యున్నతమైన రాజ్యాంగ పీఠాన్ని ఉద్దేశించి కొందరు వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా, దిగజారుడుతనంతో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రజాస్వామ్యంలో శాసనసభ అనేది అత్యంత పవిత్రమైన వ్యవస్థ.అటువంటి వ్యవస్థకు నేతృత్వం వహించే స్పీకర్ స్థానాన్ని అవమానించడం అంటే,రాజ్యాంగాన్ని తెలంగాణ ప్రజల ప్రజాస్వామ్య స్ఫూర్తిని అవమానించడమేనని ఆవేదన వ్యక్తపరిచారు. రాజకీయ ప్రయోజనాలు లేదా వ్యక్తిగత ద్వేషంతో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగత దూషణలకు దిగడం బాధాకరమన్నారు. ఈ రకమైన చర్యలు ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమే కాకుండా, సమాజంలో తప్పుడు సంకేతాలను పంపుతాయన్నారు. శాసనసభ వ్యవస్థపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేనా పార్టీ నాయకులు హరిజన్ యాదయ్య,రైతు సంఘం యాలాల మండల నాయకులు పిట్ల నర్సిములు, కాంగ్రెస్ నాయకులు జర్నప్ప, నర్సిములు,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ పి ఎస్ జిల్లా ఇంచార్జిగా దోర్నాల మల్లేశం నియామకం



**తాండూరు సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:-** ప్రజా హక్కుల పోరాట సమితి ( పి హెచ్ పి ఎస్ ) జిల్లా ఇన్చార్జిగా దోర్నాల మల్లేశం ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రజా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలియపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా హక్కుల పోరాట సమితి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారికి అండగా నిలుస్తుందని చెప్పారు. మరికొన్ని రోజుల్లోనె జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

# కొత్త ఎక్సైజ్ అధికారులకు ఘన స్వాగతం

అక్రమ మద్యం, గుడుంబా నిర్మూలనకు కృషి చేయాలి

మల్లికార్జున్ గౌడ్



**వికారాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**వికారాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతనంగా బదిలీపై బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ జి. శారద, ఎస్ఐ ఇబ్రహీం రజాక్లను వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గం మల్లికార్జున్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ ప్రాంతంలో అక్రమ మద్యం, గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుని వాటి నిర్మూలనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఎక్సైజ్ శాఖకు సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మల్లికార్జున్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృభాషను మరువొద్దు

ఘనంగా ద్వితీయ భాష దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజి నారాయణరావు జన్మదిన వేడుకలు

అమ్మ భాష మధురమైనది

కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ. వసంతకుమారి,






**తాండూరు సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :-** మాతృభాషను ఎవరు కూడా మరువొద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వసంతకుమారి సూచించారు. బుధవారం రోజు ప్రముఖ ప్రజా కవి కాళోజి నారాయణరావు జన్మదినని పురస్కరించుకొని కళాశాలలో ద్వితీయ భాషల( సెకండ్ లాంగ్వేజస్ ) తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను మనందరి మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతృభాష ఇందులో భాషలు మన సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వానికి ప్రతీకలని గుర్తు చేశారు. విద్యార్థులు భాషా వైవిధ్యాన్ని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అలాగే హైదరాబాద్ ఇంద్రా ప్రియదర్శిని కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజ్వానా బేగం ఉర్దూ విభాగం తరఫున కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు విభాగం తరఫున తెలంగాణ సారస్వత పరిషత్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి ఈశ్వర్ తెలుగు సాహిత్యంలో పాట మాధుర్యం" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం అందించారు. అదేవిదంగా హిందీ విభాగం తరఫున డాక్టర్ బి. ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.తదుపరి పలువురు విద్యార్థులు వివిధ భాషలకు సంబంధించి మాట పాటలతో ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సంగమేశ్వర్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ సిహెచ్ కిషన్ , కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,** సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):వినాయక చవితి సందర్భంగా ప్రజలంతా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ ఇంజనీర్ శరత్ చంద్ర కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా "మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు, ఇతర జలవనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా జలవనరులను, పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు. పండుగ ప్రజల్లో ఐక్యత, భక్తి, సోదరభావాన్ని పెంపొందించేలా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, జెడ్పీ సీఈఓ సుధీర్, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి జయపాల్‌రెడ్డి, డీపీఓ జయసుధ, డీపీఆర్ఓ చెన్నమ్మతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన గృహప్రవేశ కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ శివయ్య



**యాలాల్ సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** ఏ కార్యమైనా తాను ఉన్నానంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే నికాసైనా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి. యాలాల గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ శివయ్యతో కలిసి అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను మండల కేంద్రంలో నిరుపేదలకు అందించి తన సహృదయతను చాటుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎరుకల మణెమ్మ వెంకటప్ప నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించారు. సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అభివృద్ధిలో ఆణిముత్యం, తమ వెన్నంటి ఉన్న స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో ఐదో వార్డ్ మెంబర్ అలవేలు, ఆరవ వార్డు మెంబర్ శేఖర్, గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు రాపోలు నాగయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ గోనె గారి శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయాలి..

**కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన - సర్పంచులు**

**సర్పంచ్‌లకే పూర్తి చెక్ పవర్ ఇవ్వాలి... బోయిని రాములు**

**జాయింట్ చెక్ పవర్‌తో గ్రామాభివృద్ధికి ఆటంకాలు - మందిపాల్ వెంకట్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 09 :** ?రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సజావు నిర్వహణ,గ్రామాల సర్వముఖ అభివృద్ధి స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ పంచాయ తీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో నెలకొన్న ఆర్థిక ఇబ్బందులు,పాలనాపర మైన అడ్డంకులు,జాయింట్ చెక్ పవర్ వల్ల ఎదురవుతున్న తీవ్ర దుష్పరిణామాలపై సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లకు మాత్రమే సంపూర్ణమైన చెక్ పవర్ కల్పించాలని,ఉప సర్పంచ్‌లకు అప్పగించిన సంయుక్త చెక్ అధికారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్,వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు,పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం తదితరులు మీడియా సమావేశంలో అధికారుల ఎదుట తమ గళాన్ని గట్టిగా వినిపించారు.

**సర్పంచ్‌ల జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలి.. - మందిపాల్ వెంకట్**

గ్రామ పంచాయతీల వ్యవస్థ అనేది మన దేశంలో, ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన పునాది లాంటిది. కానీ, గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన కొన్ని తప్పుడు నిబంధనలు అసంబద్ధమైన చట్టాల వల్ల ఈ వ్యవస్థ ఇప్పుడు నిర్వీర్యమయ్యే పరిస్థితికి చేరుకుందని ?రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్,ఈ సందర్భంగా మందిపల్ వెంకట్ మాట్లాడుతూ..2018 సంవత్సరంలో తీసుకువచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం గ్రామ పంచాయతీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసింది.గతంలో గ్రామాలకు నేరుగా అందుతున్న స్టాంప్ డ్యూటీ,మైనింగ్ సీనరేజ్ ఫీజుల వంటి ముఖ్యమైన నిధులను ఏకపక్షంగా తొలగించడం వల్ల నేడు ఏ ఒక్క గ్రామ పంచాయతీ కూడా సజావుగా నడవలేని దుస్థితి ఏర్పడింది.ఒకవైపు నిధులు లేక సర్పంచ్‌లు అల్లాడిపోతుంటే,మరోవైపు ఉన్న అరకొర నిధులను కూడా సకాలంలో ఖర్చు చేసుకోనీకుండా ఈ జాయింట్ చెక్ పవర్ నిబంధన కాళ్లకు బేడీలు వేసింది.?ప్రజలు ఎంతో నమ్మకంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు సర్పంచ్‌ను ఎన్నుకుంటారు.కానీ పాలనా బాధ్యతలు మాత్రం సర్పంచ్‌ది,సంతకం పెట్టే అధికారం మరొకరిది అన్నట్లుగా ఈ జాయింట్ చెక్ పవర్ విధానం తయారైంది.దీనివల్ల ప్రతి చిన్న అభివృద్ధి పనులకు,ప్రతీ రూపాయి ఖర్చు చేయడానికి ఉప సర్పంచ్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి సర్పంచ్‌లకు వచ్చింది.ఇది కేవలం సర్పంచ్‌ల వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు,ప్రత్యక్షంగా గ్రామ ప్రజల ఆశలను,ఆకాంక్షలను కాలరాసే చర్య.పంచాయతీరాజ్ ఛాంబర్ తరపున మేము ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.వెంటనే ఈ అనాలోచిత జాయింట్ చెక్ పవర్ విధానాన్ని రద్దు చేయాలి.గ్రామ ప్రగతి పరుగులు పెట్టాలంటే,ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన సర్పంచ్‌కు మాత్రమే పూర్తి స్థాయి చెక్ పవర్ కట్టబెట్టాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించిన మందిపాల్ వెంకట్,గ్రామంలో ఎం చేయలేకపోతున్నాం.బోయిని రాములువికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ గ్రామ పంచాయతీలోనూ నేడు సర్పంచ్‌లు నరకయాతన అనుభవిస్తున్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,తాగునీటి సరఫరా,విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని ?వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు,ఈ సందర్భంగా బోయిని రాములు మాట్లాడుతూ..సర్పంచులుగా ఎన్నుకోబడిన నాటినుండి నేటి వరకు సర్పంచుల చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి,ఉన్న నిధులను వాడుకోవడానికి ఇతరుల అనుమతి తీసుకోవాల్సిన దుర్భర పరిస్థితులు మాకు ఎదురవుతున్నాయి.ప్రత్యేకించి మహిళా సర్పంచ్‌లు రిజర్వేషన్ల ద్వారా ఎన్నికై రాజకీయంగా కొత్తగా వచ్చిన సర్పంచ్‌లు ఈ జాయింట్ చెక్ పవర్ వల్ల తీవ్ర అణచివేతకు గురవుతున్నారు.ఉప సర్పంచ్‌లకు ఇచ్చిన చెక్ పవర్‌ను అడ్డం పెట్టుకుని కొందరు రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు.అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం,సంతకం పెట్టడానికి రైతుల ముక్కు పిండి డబ్బులు డిమాండ్ చేయడం లాంటి ఘటనలు కూడా మా దృష్టికి వస్తున్నాయి.?ప్రజలు ప్రత్యక్షంగా ఓట్లు వేసి గెలిపించిన సర్పంచ్‌కు బాధ్యత ఉంటుందా లేక ప్రజలచేత ఎన్నుకోబడని ఉప సర్పంచ్‌కు సర్వాధికారాలు ఉంటాయా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము.సర్పంచ్ అంటే గ్రామ ప్రథమ పౌరుడు,గ్రామానికి సర్వస్వం. అలాంటి పదవికి తగిన అధికారాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో సర్పంచ్‌ల మాటకు విలువ లేకుండా పోతోంది.అధికారుల చుట్టూ,బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగిపోయిన సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి రావడం చాలా బాధాకరం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ద్వారా మా ఆవేదనను ప్రభుత్వానికి చేరవేస్తున్నా ము.తక్షణమే ఈ జాయింట్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని,గతంలో మాదిరిగా సర్పంచ్ ఒక్కరికే చెక్ పవర్ ఇచ్చేలా చట్ట సవరణ చేయాలని మా జిల్లా సర్పంచుల సంఘం తరపున స్పష్టం చేస్తున్నాము.మా న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు సర్పంచ్‌లంతా కలిసికట్టుగా పోరాటం చేస్తామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు తెలిపారు,జాయింట్ చెక్ పవర్ వల్ల పనులు చేయలేకపోతున్నాం మాణిక్యం పరిగి మండల పరిధిలోని ప్రతీ గ్రామంలోనూ నేడు ఇదే రకమైన దుస్థితి కొనసాగుతోంది.గ్రామాలలో ఏదైనా చిన్న అత్యవసర పని పడినా,తాగునీటి మోటార్లు కాలిపోయినా,డ్రైనేజీ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి డబ్బులు డ్రా చేసి పనులు చేయించాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉంటుంది. కానీ,జాయింట్ చెక్ పవర్ నిబంధన కారణంగా ఆ చిన్న పని కోసం కూడా ఉప సర్పంచ్ సంతకం కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ?పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మాణిక్యం. అన్నారు.ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ..కొన్ని గ్రామాల్లో ఉప సర్పంచ్‌లు సర్పంచ్‌లతో కురుస్తున్న రాజకీయ విభేదాల కారణంగా కావాలనే సంతకాలు పెట్టకుండా అడ్డుపడుతున్నారు. దీనివల్ల గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోతోంది, ప్రజల ఆగ్రహం మాత్రం సర్పంచ్ లపై పడుతోంది.ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని మాణిక్యం అన్నారు. గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది సర్పంచ్ మాత్రమే కానీ,మధ్యలో ఈ జాయింట్ చెక్ పవర్ తెచ్చి పెట్టి అనవసరమైన రాజకీయ తలనొప్పులను సృష్టించారు.ప్రత్యేకించి మహిళా సర్పంచ్‌లు తమ భర్తల ద్వారా లేక సొంతంగా పరిపాలన చేద్దామని ముందుకు వస్తే,ఈ చెక్ పవర్ అడ్డుపెట్టి వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.పరిగి మండలంలో చాలా గ్రామాల్లో పనులు పూర్తయినా కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.దీనివల్ల కాంట్రాక్టర్లు మా ఇళ్లకు వచ్చి నిలదీస్తున్నారు.సర్పంచ్ పదవికి ఉన్న గౌరవాన్ని,అధికారాలను పూర్తిగా నీరుకార్చే విధంగా ఉన్న ఈ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలి.ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే,ఎన్నికైన సర్పంచ్‌కు మాత్రమే పూర్తి చెక్ పవర్ కల్పించలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని ఆయా మండలాల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలు,ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




# బషీరాబాద్ మండలంలో 19 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**11న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం**

బషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలానికి చెందిన 19 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు మండల విద్యాధికారిదూస రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఈ నెల 11న తాండూర్‌లోని తులసి గార్డెన్‌లో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ద్వారా సన్మాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

**19 మంది ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారు**

ఎస్ సతీష్ కుమార్ ఎస్సే తెలుగు జడ్.పి.హెచ్.ఎస్ బషీరాబాద్ బాయ్స్ స్కూల్, ప్రకాష్ ఎస్సే హిందీ జడ్.పి.హెచ్.ఎస్ మైల్వార్, నాగజ్యోతి ఎస్సై ఇంగ్లీష్ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ బషీరాబాద్, కవిత ఎస్సే గణితము జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ బషీరాబాద్, గీతా శ్రీ ఎస్సే ఫిజిక్స్ జడ్.పి.హెచ్.ఎస్ మంతటి, సదాశివయ్య ఎస్సే జెడ్పిహెచ్ఎస్ బయో సైన్స్ నవల్గా, సురేష్ ఎస్సే సోషల్ జడ్పీహెచ్ఎస్ ఎక్మాయి, సమీనా బేగం సిఆర్టి కేజీవీబీ బషీరాబాద్, రజిని జేఎల్ టీజీ ఎంఎస్ బషీరాబాద్, సంగీత ఎస్జిటి ఎంపీపీఎస్ బషీరాబాద్, ఇందిరా ఎస్జి టి ఎంపీపీఎస్ జీవన్గి, ఆస్మా కాటన్ ఎస్జి టి ఎంపీపిఎస్ బషీరాబాద్ తాండ రవి కిరణ్ ఎస్జి టి ఎంపీపీఎస్ ఇందర్‌చెడ్,అనిల్ కుమార్ ఎస్ జిటి ఎంపీపీఎస్ కొర్విచేడ్ విలేజ్, బి దీప ఎస్జి టి ఎంపీపీ ఎస్ భోజ్యా నాయక్ తాండ, నవనీత ఎస్జిటి ఎంపీపీఎస్ ఇందర్ చేడ్, కండి సుప్రియ ఎస్ జి టి ఎంపీపీఎస్ ఎక్మాయి హరిజనవాడ, శిరీష ఎస్జిటి ఎంపీపీఎస్ బషీరాబాద్, మౌనిక ఎస్జిటి ఎంపీపీఎస్ కొర్విచెడ్ గని,ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




# ఎమ్మెల్సీ తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మార్పీఎస్ నేత డిమాండ్**

**నవాంధ్గి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడుదోబ్బిలి లక్ష్మణ్**

**బషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రజాజ్యోతి:** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మార్పీఎస్ నవాంధ్గి గ్రామ కమిటీ అధ్యక్షుడు దొబ్బిలి లక్ష్మణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో స్పందించారు.ఈ సందర్భంగా దొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై సంబంధిత పార్టీ, అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజా జీవితంలో ఉన్న నాయకులు పరస్పర గౌరవం, బాధ్యతాయుతమైన భాషను పాటించాలని ఆయన సూచించారు. వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ తాత మధు వివరణ ఇవ్వాలని, సంబంధిత వర్గాలు స్పందించాలని కోరారు.



# స్పీకర్‌ను కీలుబొమ్మగా మార్చి కాంగ్రెస్ రాజకీయ నాటకం

**ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే అసెంబ్లీని వాడుకుంటున్నారు**

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించాల్సిన శాసనసభను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు వేదికగా మార్చుతోందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఏసీలో నిర్ణయించిన మేరకు సభా కార్యక్రమాలు కొనసాగకుండా ప్రభుత్వం సభను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. స్పీకర్ పదవికి, స్పీకర్‌కు తమ పార్టీకి ఎనలేని గౌరవం ఉందని, ఇటీవల జరిగిన పరిణామాలపై తమ ఎమ్మెల్సీ ఇప్పటికే స్పీకర్‌కు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే స్పీకర్‌ను స్వతంత్రంగా వ్యవహరించనివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలుబొమ్మగా మార్చి అసెంబ్లీలో రాజకీయ నాటకం ఆడిస్తున్నారని ఆరోపించారు. పసుపు నీళ్లే ప్రధాన సమస్యా? రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువత, దళితులు, బీసీలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో "పసుపు నీళ్లపై చర్చించడమే ప్రధాన సమస్యగా మార్చడం ఏమిటి?" అని మెతుకు ఆనంద్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో చర్చకు రావడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇష్టం లేదని, అందుకే కుంటిసాకులతో సభను సజావుగా సాగనివ్వడం లేదని విమర్శించారు."ఆరు రోజుల అసెంబ్లీ సమావేశాలు అంటున్నారు. ఇప్పటికే మూడు రోజులు పూర్తయ్యాయి. మిగిలిన మూడు రోజుల్లో ప్రజలకు సంబంధించిన ఎన్ని సమస్యలపై చర్చిస్తారు?" అని ఆయన నిలదీశారు. దళిత కార్డు' పేరుతో రాజకీయాలా? స్పీకర్ దళితుడు అంటూ పదేపదే ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్ పార్టీనే ఆయనను రాజకీయంగా అవమానపరుస్తోందని మెతుకు ఆనంద్ ఆరోపించారు. "దళిత కార్డును ఇంకా ఎన్ని రోజులు రాజకీయాల కోసం వాడుకుంటారు? దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో కాంగ్రెస్‌లోని దళిత నాయకులు రేవంత్‌రెడ్డిని ప్రశ్నించాలి" అని డిమాండ్ చేశారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కును కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఓడించిన పార్టీ, బాబు జగ్జీవన్‌రామ్‌ను అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు."కాంగ్రెస్‌లోని దళిత నాయకుల భుజాలపై రేవంత్‌రెడ్డి తుపాకీ పెట్టి తెలంగాణ ప్రజలపై రాజకీయ కాల్పులు జరుపుతున్నారు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను రాజకీయంగా అణగదొక్కే కుట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపైనా మెతుకు ఆనంద్ మండిపడ్డారు."తెలంగాణ ప్రజల గుండెల్లో దేవుడిలా ఉన్న కేసీఆర్‌ను రాజకీయంగా లేకుండా చేయాలని చూస్తే ఆయన అభిమానులకు ఆగ్రహం రాదా?" అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటిపైకి వెళ్లిన కాంగ్రెస్ నాయకుల తీరును తప్పుబట్టారు. అనంతరం కేసీఆర్ అభిమానులు ఆ ప్రాంతాన్ని శుద్ధి చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, "శుద్ధి చేసింది దళితులు వచ్చారని కాదు.. కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని" అని వ్యాఖ్యానించారు. కౌరవ సభ'గా అసెంబ్లీ ప్రస్తుత శాసనసభను "కౌరవ సభ"గా అభివర్ణించిన మెతుకు ఆనంద్, స్పీకర్ వ్యవస్థను స్వతంత్రంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. స్పీకర్‌ను కీలుబొమ్మగా మార్చి సభను నడిపించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు."కేసీఆర్ ఈ కౌరవ సభకు రావాలా? ప్రజల సమస్యలను చర్చించాల్సిన పవిత్రమైన శాసనసభను రాజకీయ కక్షలకు వేదికగా మార్చడం సరికాదు" అని అన్నారు. రైతులు, మహిళలు, యువత, దళితులు, బీసీలు తదితర వర్గాల సమస్యలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీని రాజకీయ నాటకాలకు వేదికగా మార్చకుండా, బీఏసీలో నిర్ణయించిన మేరకు సభను సజావుగా నిర్వహించాలని మెతుకు ఆనంద్ కోరారు.

# అంతర్రాష్ట్ర దొంగ వికాస్ సింగ్ గుట్టు రట్టు!.

**యూపీ బంగారం దుకాణంలో 25 తులాల చోరీ సొత్తు రికవరీ**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ వికాస్ సింగ్ అలియాస్ తేజా సింగ్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. నిందితుడి కస్టడీ విచారణలో వెల్లడైన సమాచారంతో ఉత్తరప్రదేశ్‌లోని బంగారం దుకాణం నుంచి సుమారు 25 తులాల బంగారాన్ని పోలీసులు రికవరీ చేశారు. వికారాబాద్ టౌన్ పరిధిలోని మణికంఠ నగర్‌లో ఈ ఏడాది మే 1న ఓ ఇంట్లో చోరీ చేసి బంగారం, నగదును అపహరించిన కేసులో వికాస్ సింగ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు తరలించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు డీఎస్పీ అంజయ్య పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కోర్టు అనుమతితో నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారించింది. తల్లి పేరుతో గిరవు పెట్టిన బంగారం విచారణలో నిందితుడు వెల్లడించిన వివరాల ఆధారంగా పోలీసులు ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కుడువర్ టౌన్‌లోని బాబా సాలిక్ రామ్ బంగారం దుకాణం నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి తల్లి లీలావతి ద్వారా బంగారాన్ని గిరవు పెట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 7 కేసులు, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసుకు సంబంధించిన మొత్తం 8 కేసుల్లోని బంగారంలో సుమారు 25 తులాలను పోలీసులు రికవరీ చేశారు. మరిన్ని దుకాణాలపై పోలీసుల నజర్ చోరీ చేసిన బంగారాన్ని వికాస్ సింగ్ యూపీలోని కుడువర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని కొందరు బంగారం వ్యాపారులకు విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. అశోక్ కుమార్ సోనీ, వికాస్ అగ్రహారి తదితరుల బంగారం దుకాణాల నుంచి కూడా దొంగసొత్తును రికవరీ చేసేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రిసీవర్లను వదిలేది లేదు: ఎస్పీ దొంగసొత్తును కొనుగోలు చేసే రిసీవర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. దొంగసొత్తును ప్రోత్సహించడం, కొనుగోలు చేయడం ద్వారా నేరాలకు సహకరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ రికవరీలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది జయవర్ధన్, శివకుమార్, సాయప్ప, రామకృష్ణ, రాజు, శివరాజ్, వెంకటేష్, పాండురంగం పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర నిందితుడిని పట్టుకుని, కస్టడీ విచారణ ద్వారా దొంగసొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.